


అనుదినం జనస్వరం

నవతెలంగాణ



1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

ఆదివారం 05 ఫిబ్రవరి 2023

బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్ యాదవ్



నవతెలంగాణ-వేలేరు

బీఎస్పీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గా వేలేరు మండలం లోని షోడశపల్లి గ్రామానికి చెందిన తనను నియమించినట్లు బుట్టి సురేష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తనకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, ఘన్ పూర్ నియోజకవర్గ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన టీఎస్ఆర్ఎస్ విద్యార్థిని



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని కిట్స్ క్రాసురోడ్డు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కుచెందిన విద్యార్థిని ఎస్.అశ్విత జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 7వ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన అథ్లెటిక్ పోటీలలో అశ్విత పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినినీ హెచ్ఎం అశోక్‌రెడ్డి, పీడీ కమలకుమారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

కాజీపేట వ్యాగన్ పరిశ్రమకు రూ.160 కోట్లు

త్వరలో శంకుస్థాపన ... కాస్తా ఊరట.. - అయినా కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ దక్కలేదు...

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర బడ్జెట్‌లో ఈసారి రైల్వేకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు కాస్తా ఊరటనిచ్చాయి. తెలం గాణ రాష్ట్రానికి ఈసారి రైల్వే బడ్జెట్‌కు రూ.4,418 కోట్లు కేటాయించారు. గతఏడాది రూ.3,048 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈసారి 45శాతం బడ్జెట్ పెరగడం గమనార్హం. ఈసారి 45 కాజీపేట రైల్వే వ్యాగన్ పీఓహెచ్ షెడ్ నిర్మాణానికి రూ.160 కోట్లు కేటాయించడం, టెండర్లు పిలిచినట్లు, త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం తెలిసిందే. అయినా కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ, డివిజన్ ఏర్పాటు మాత్రం దక్కలేదు. గత ఏడాదితో పోల్చితే మూడో రైల్వే లైన్ పనులకు, కొత్త రైల్వే లైన్ పనులకు కేటాయింపులు పెరగడం కొసమెరుపు. కొత్త రైళ్లను కేటాయించ లేదు. కాజీపేట రైల్వే వ్యాగన్ పీఓహెచ్ షెడ్‌కు బడ్జెట్‌లో రూ.160 కోట్లను కేటాయించారు. ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు త్వరలో పిఓహెచ్‌షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు రైల్వే సహాయ మంత్రి తెలిపారు. డీజిల్ లోకో షెడ్‌కు 100 నుండి 150 రైలింజన్‌ల వరకు, ఎలక్ట్రికల్ లోకోషెడ్‌కు 125 నుండి 175 వరకు రైలింజన్‌ల సామర్థ్యాన్ని పెంచడం కోసం రూ.5 కోట్లు కేటాయించారు. కాజీపేట-విజయవాడ మూడో లైన్ నిర్మాణం కోసం రూ.337.52 కోట్లు, కాజీపేట-బల్లార్ష మూడో రైల్వే లైన్ కోసం రూ.450 కోట్లు, కేటాయించింది. కాజీపేట టౌన్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.3.10 కోట్లు కేటాయించారు.

కొత్త రైల్వే లైన్లు ....

మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించారు. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి 2013-14లో మంజూరు ఇచ్చారు. 200 కిలోమీటర్ల లైన్ నిర్మాణానికి రూ.1,112 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని తలపెట్టగా తాజాగా ఈఅంచనా వ్యయం రూ.2,911 కోట్లకు పెరిగింది. భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్‌కు రూ.20 కోట్లు కేటాయించారు. 2012-13లో మంజూరైన ఈ రైల్వే లైన్ 151 కిలోమీటర్ల మేరకు నిర్మించాల్సి వుంది. రూ.1,445 కోట్ల అంచనా వ్యయం ఇప్పుడు 2,154 కోట్లకు పెరిగింది.

మూడో రైల్వే లైన్ ....



కాజీపేట-విజయవాడ మూడో లైన్ నిర్మాణం కోసం రూ.337.52 కోట్లు కేటాయించారు. 220 కిలోమీటర్ల మేరకు ఈ లైన్ నిర్మించాల్సి వుంది. ఈ పనులను 2012-13లో మంజూరు చేశారు. రూ.1,953 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. విజయవాడ-చెరువుమాధవరం 19.2 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తయ్యాయి. మిగతా పనులు పురోగతిలో వున్నాయి. కాజీపేట-బల్లార్ష మూడో రైల్వేలైన్ కోసం రూ.450 కోట్లు, కేటాయించింది. ఈ పనులు 2015-16లో మంజూరు చేశారు. 201 కిలోమీటర్ల మేరకు మూడో రైల్వే లైన్‌ను రూ.2, 063 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టారు. ఇందులో 50 కిలోమీటర్ల మేరకు ట్రిప్లింగ్, విద్యుద్దీకరణ పనులు పూర్తయ్యాయి. రాఘవాపురం-పొత్కపల్లి, వైరూర్-మాణిక్‌గర్ మధ్యపనులు పూర్తయ్యాయి. మిగతా పనులు పురోగతిలో వున్నాయి.

కాజీపేట టౌన్ రైల్వేస్టేషన్‌కు రూ.3.10 కోట్లు

కాజీపేటటౌన్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.3.10 కోట్లు కేటాయించారు. దక్షిణ మధ్య రైల్వేలో 5 ప్రాంతాల్లో బైపాస్ లైన్‌ల నిర్మాణానికి రూ.383.12 కోట్లను కేటాయించారు. ఈ పనుల్లో కాజీపేట 10.65 కిలోమీటర్ల బైపాస్ లైన్ నిర్మాణం కూడా వుంది.

'తూర్పు'లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

పార్టీల దృష్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికలపైనే !

అధికార పార్టీకి ధీటైన ప్రత్యర్థులేరి ?

గెలుపు లక్ష్యంగా పోటీకి కాంగ్రెస్, బీజేపీలు



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము అనంతరం జిల్లాల ఏర్పాటు జరిగిన తర్వాత వరంగల్ జిల్లా భౌగోళికంగా రాజకీయంగా నాలుగు నియోజకవర్గా లుగా ఉన్నప్పటికీ తూర్పు నియోజకవర్గంలో గత కొంతకాలం నుండి టిఆర్ఎస్ ప్రస్తుతంపిలుస్తున్న బీ ఆర్ఎస్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నాయకత్వం బలమైనదిగా తూర్పు నియోజకవర్గంలో ఉంటూ వస్తున్నది. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ పోటీ ఇస్తున్నప్పటికీ అనుకునేంత స్థాయిలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీ ఇవ్వలేకపోతున్నదన్న భావన గత ఎన్నికల్లో జరిగిన ఫలితాల్లోతేటతెల్లమైంది .

వెనుకబడుతున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ తెలంగాణ ఆవిర్భావము తదనంతర పరిస్థితులలో కొంత వెనుకంజలో పడుతుండడం నాయకత్వ పటిమ అనుకునంత స్థాయిలో లేకపోవడమేనా అనే సందేహాలు లేక పోలేదు.బిజెపి పార్టీ కూడా ప్రత్యామ్నాయ పార్టీగా తూర్పు నియోజకవర్గంలో క్రమక్రమంగా ఎదుగు తున్న తరుణంలో ఇంకా పార్టీ బలమైన నాయక త్వాన్ని కూడగట్టలేక పోతున్నారని వాదనలు విని పిస్తున్నాయి. రాబోయే ఎలక్షన్లలో వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో రాజకీయపార్టీలు ఏవ్యూహాలను అనుసరించబోతున్నాయో ఎవరికి ఎవరు గట్టి ప్రత్యర్థులవుతారో చూడాలి.

బీఆర్ఎస్ పార్టీ వైపుకు నాయకుల ఆసక్తి

వరంగల్ తూర్పు నియోజకవర్గం ను పరిశీలిస్తే తూర్పులో కాంగ్రెస్ పార్టీకి పెద్ద మొత్తంలో ఓటు బ్యాంకు గతం నుండి ఉన్నప్పటికీ విద్యావంతులు అధికంగానే ఉన్న తూర్పు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితిలోకి కాంగ్రెస్ నాయకులు వలసలు వెళ్లడం అనంతర పరిణామాలు తూర్పులో కాంగ్రెస్ అసెంబ్లీ స్థానాన్ని కోల్పోవడం కాంగ్రెస్ ఓటు బ్యాంకు అంతా బిఆర్ఎస్ వైపు ఆసక్తి చూపడం జరిగింది. తెలంగాణ సెంటిమెంట్‌బలంగా ఉన్న వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బస్వరాజు సారయ్య లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లోకి రావడం బిఆర్ఎస్ బలమైన శక్తిగా రూపొందింది.

2014 ఎలక్షన్లలో కొండా సురేఖకు తూర్పు నియోజకవర్గ నుండి స్థానం ఇవ్వడం వల్ల అప్పటి టిఆర్ఎస్ పార్టీకి అందరూ నాయకులు సహకరించడం గెలుపు సులభతరమైంది నియోజకవర్గంలోని కార్పొరేటర్లు అనుకూలంగా టిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేసే దిశగా కలిసికట్టుగా ఉండడం సురేఖకు కలిసొచ్చిన అంశంగా చెప్పుకుంటారు. ఈ క్రమంలో కొండా మురళీధర్ రావు ప్రత్యక్షంగానో పరోక్షంగానో నియోజకవర్గంలో తనదైన శైలితో ప్రభావితం చేసినప్పటికీ మురళి పట్ల సానుకూలత లేని కార్పొరేటర్లు కొంతమంది మురళి వైఖరి తీరునచ్చక బాహాటంగానే విమర్శల స్థాయికి వరకు వెళ్లి అధిష్టానం దృష్టికి తీసుకురావడంఅధిష్టానం కూడా మురళి వైఖరిపై కిందిస్థాయి నాయకత్వానికి ప్రాధాన్యతనిస్తూ పార్టీ మనుగడ కొరకు మురళి వర్గీయుల తీరుపై అసంతప్తి చెంది 2018 ఎలక్షన్లో సురేఖని పక్కన పెట్టడంతో తూర్పు నియోజకవర్గంలో వరంగల్ మేయర్‌గా పనిచేసిన నన్నపనేని నరేందర్‌కు తూర్పు నియోజకవర్గం నుండి అవకాశం ఇవ్వాలని అధిష్టానం నిర్ణయంతో అధిష్టానం తమను పట్టించుకోవడం లేదనే అభిప్రాయంతో కొండ సురేఖ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వెళ్లిపోవడంతో తూర్పు నియోజకవర్గంలో ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందనే కథనాలలో నిజం ఎంతవరకో కాదో కాని 2018 ఎలక్షన్‌లో తూర్పు నియోజకవర్గం నుండి అప్పటి టిఆర్ఎస్ అంటే ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ నుంచి నన్నపనేని నరేందర్‌ను నిలిపితే కాంగ్రెసుపార్టీ నుంచి సురేఖ కు ప్రత్యామ్నాయంగా వద్దిరాజు రవిచంద్రను బరిలోకి దించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వద్దిరాజు రవిచంద్ర చివరి వరకు అప్పటి టిఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీనిచ్చీ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే ధీమాతో ఉన్న చివరికి రాజకీయ సమీకరణాలు మారిపోయి నరేందర్‌కే తూర్పు నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు.

తరువాతి క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కొంత తగ్గుముఖం పట్టినట్టు కనబడటం కొద్ది కాలంలోనే వద్దిరాజు రవిచంద్ర కూడా బిఆర్ఎస్ లో కలిసిపోవడం తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురులేకుండాపోయింది.

నాయకత్వం కోసం కాంగ్రెస్, బీజేపీ ఎదురు చూపులు...

ప్రస్తుత తరుణంలో తూర్పు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిన తర్వాత కూడా నియోజకవర్గంలో ఇప్పటి వరకు బలమైన నాయకత్వం ఉన్న బిఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా గత ఎన్నికల్లో టిక్కెట్లు ఆశించిన వారు రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేం దుకు సన్నాహాలు చేస్తు ఉండడం ప్రస్తుత సిట్టింగ్ ఎం. ఎల్. ఏ కి తిరిగి అవకాశం ఉంటుందా లేదా అనే విషయం చర్చనీయాంశంగా మారింది. తూర్పు నియోజకవర్గం లో ఓటర్లు తమ వైపు నిలబడేటట్లు ప్రధాన పార్టీలు వ్యూహాలు ప్రతి వ్యూహాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు బలమైన క్యాడర్ను తూర్పు నియోజ కవర్గం పరిధిలో ఏర్పాటు చేసుకుని ముందుకు పోయే క్రమంలో ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ లోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు బీజేపీలో చేసినప్పటికీ అధికార పార్టీకి దీటైన బలమైన వ్యక్తిని బీజేపీ తూర్పు నియోజకవర్గంలో సూచించలేకపోవడం గమనార్హం.

అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండా సురేఖ తిరిగి తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసేం దుకు సన్నాహాలు చేస్తున్నట్లు వినికిడి రాబోయే ఎన్ని కల్లో తూర్పులో టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలంటే అధిష్టానం తిరిగి ఎవరికి టికెట్టు ఇవ్వాలన్న అంశంపై ఆధారపడి ఉంటుంది. తూర్పులో నరేందర్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి తనకున్న బలం తన పార్టీ పథకాలు సంక్షేమ పథకా లు అవలంబిస్తున్న విధానాలు అభివృద్ధి కార్యక్రమా లు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేటట్లు చేస్తేనే సిట్టింగ్ స్థానం పదిలంగా ఉంటుంది. అనేది ఒక విషయం అయితే వీటితో పాటు తూర్పు లోని కార్పొరేటర్ల సానుకూలత ఉండగలిగితే తిరిగి నరేందర్ సిట్టింగ్ స్థానం పదిలంగా ఉంటుంది.

ప్రత్యక్షంగా ఎమ్మెల్యే అన్ని వర్గాల వారితో కలిసి అభివద్ధి పనులను నిష్పక్షపాతంగా జరిపించి నప్పుడే పార్టీకి సానుకూలత ఓటర్ల నుండి వస్తుంది.కేవలం గెలుస్తామనే ఆత్మవిశ్వాసం పార్టీపై భరోసా ఉంటే తిరిగి నరేందర్ స్థానం పదిలమో చుడాలి. ఏమైనా తూర్పు బిఆర్ఎస్‌టికెట్ ఎవరికి వరిస్తుందో అధిష్టానం నిర్ణయం మేరకే వుంటుందనే ఊహాగానాలు లేకపోలేదు. మిగతా పార్టీలు తూర్పు నియోజకవర్గం పరిధిలో చాపకింద నీరులా విస్తరించుకుంటూ పోతున్నాయి. బలమైన అభ్యర్థులను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నిలబెడతాయని అలాంటి అభ్యర్థుల కొరకు ఇప్పటికే అన్వేషణ ప్రారంభమైందని గుసగుస లాడుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా ఇపుడు ఉన్న అధికారపార్టీ స్థానాన్ని తూర్పు నియోజకవర్గం నుండి కైవసం చేసుకోవాలనే ధఢ సంకల్పంలో కాంగ్రెస్ పార్టీ కానీ బిజెపి పార్టీ గానీ వ్యూహలనూ ఇస్తున్నట్లు సమాచారం ఏదేమైనా వరంగల్ తూర్పు నియోజకవర్గం రానున్న అసెంబ్లీ ఎలక్షన్లో ప్రధాన పార్టీల మధ్య హెూరా హెూరి పోటీ ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు.

ఎల్ఐసీ పాలసీదారుల డబ్బు సురక్షితం

నిరసనలు విరమించుకోవాలి : కాంగ్రెస్‌కు ఐసీఈయూ విజ్ఞప్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అదానీ గ్రూపుల్లోని కంపెనీల నష్టాల వల్ల ఎల్ఐసి సొమ్ముకుముప్పు వాటిల్లిందనే ప్రచారం కేవలం కల్పితమని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లా యిస్ యూనియన్ (ఐసిఇయు) వరంగల్ డివిజన్ ప్ర ధాన కార్యదర్శి మర్రి ప్రభాకర్ తెలిపారు. ఎల్ఐసి పాలసీదారుల డబ్బు సురక్షితంగా వుందని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. అదాని గ్రూపులో ఎల్ఐసి పెట్టిన రూ.36,474.78కోట్ల పెట్టుబడులు, ప్రస్తుతం వీటి విలువ రూ.56,142 కోట్లుగా వుందని జనవరి 30న ఎల్ఐసి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎల్ఐసి పెట్టుబడుల్లో 80 శాతం మొత్తాన్ని ప్రభుత్వ సెక్యూరిటీలు లేదా బాండ్లు వంటి వాటిలో సురక్షిత పెట్టుబడులను పెట్టి ఎల్ఐసి పాలసీదారుల సొమ్ముకు జవాబుదారిగా వుంటుందన్నారు. మిగిలిన 20 శాతం పెట్టుబడులను ఈక్విటీలలో పెడుతుందన్నారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిన పలు



విషయాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించిన సత్వరమే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి ఎల్ఐసి పాలసీదారులకు భరోసా కల్పించాలన్నారు.

ఐసిఇయు వరంగల్ డివిజన్ అధ్యక్షురాలు వి. కళ్యాణి మాట్లాడుతూ ఎల్ఐసి పెట్టిన పెట్టుబడుల నుండి రూ.20వేల కోట్ల సంపదను ఆర్జించి లాభాలతోనే ప్రగతిబాటలోనే పయనిస్తుందన్నారు. మిగులు నిధులను ప్రతియేటా ఎల్ఐసి రూ.4.5 లక్షల కోట్ల నుండి రూ.5 లక్షల కోట్ల మేరకు సాధిస్తుంద న్నారు. పాలసీదారుల డబ్బుకు ఎటువంటి ధోకా లేదని, వారు చెల్లించిన ప్రీమియం డిపాజిట్లపై మంచి రిటర్న్ అందించడమే లక్ష్యంగా ఎల్ఐసి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం రంగ సంస్థల్లో ఎల్ఐసి అత్యున్నతమైనదని, అటువంటి ఎల్ఐసి కార్యాలయా ల ముందు కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు సంస్థ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా నిరసనలు తెలియ చేయాలని చేసిన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐసిఇయు వరంగల్ డివిజన్ సంయుక్త కార్యదర్శులు కె. నాగభూషణం, ఎ.చంద్రశేఖర్, కోశాధికారి రేష్మా తదితరులు పాల్గొన్నారు.

బహుళ జాతి కంపెనీల కొమ్ముకాస్తున్న కేంద్రం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పేదల పొట్ట కొట్టి బహుల జాతి కంపెనీల కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం అని రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ జిల్లాస్థాయి కార్యదర్శిల శిక్షణ తరగతులు జరిగాయి. దానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. ఆదాని అంబానీలా, కొమ్ముకాస్తూ, లక్షలాదికోట్ల రూపాయలను వారికి అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలు అన్నిటిని ప్రైవేటుపరం చేస్తూ, వారి ఆస్తులు పెరిగేందుకు సాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా వ్యవసాయ రంగానికి చెందిన సబ్సిడీలు అన్నిటిని ఎత్తివేసారన్నారు. ఉపాధి రంగానికి సంబంధించిన గత ఏడాది 90వేల కోట్లు కేటాయించి ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం 67, కేటాయించారన్నారు. ఇకనుండి సిబిఐ కార్యకర్తలు ప్రజల్లో తిరుగుతూ ప్రజలను చైతన్యం చేయవలసిన బాధ్యత ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మారుపాక అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు మండల కార్యదర్శి ఉట్కూరి రాములు ఆదరి శ్రీనివాస్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలి

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి తోడ్పాటు అందించాలి : పెద్ది



నవతెలంగాణ -నర్సంపేట

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చేపట్టిన మన ఊరు -మన బడి కార్యక్రమంలో మంజూరు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో 'మన ఊరు మన బడి" కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతిపై సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లడారు . ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అదనపు గదులు, ఇతర మౌలిక సౌకర్యాల పనులను చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ గోపి మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతిని అధికారులను నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్ఎంసీ క్రింద పీఎస్, యూపీఎస్, సెకండరీ ఉన్నత పాఠశాల 104ల పాఠశాల లను ఎంపిక చేసినట్లు తెలిపారు. దాదాపు 50శాతం పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాల లో పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో కేటాయించ బడ్డ నిధులను డ్రింకింగ్ వాటర్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ పెసిలిటీస్ కొరకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా ఈజీఎస్ క్రింద మొత్తం 94 పాఠశాల లను ఎంపిక చేయగా అందులో 20శాతం పాఠశాల లు మాత్రమే పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాల పనులు వేగవంతం చేయాలన్నారు.పనుల్లో ఎలాంటి జాప్యం చేయెద్దని,నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్ఎంసీ, ఈజీఎస్ రూ.36కోట్ల, 30లక్షల, 40వేలను నిధులు కేటాయించామన్నారు. నెల రోజుల వ్యవధిలో పనులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జిల్లా విద్యాధికారి వాసంతి, ఎంఈవోలు, ఎంపీడీవోలు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు మేకల రఘుపతి

సీపీఎం నాయకులు మంద సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కా. మేకల రఘుపతి అని సీపీఎం హన్మకొండ సౌత్ ఏరియా కమిటీ కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు కా. మేకల రఘుపతి సంతాప సభ మహాత్మా జ్యోతిరావు పూలే నగర్ లో దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్ హాజరై రఘుపతి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కామ్రేడ్ మేకలరఘుపతి స్మారక భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘుపతి సిపిఎం కార్యకర్తగా తన జీవిత కాలం అంతా ప్రజాసేవ సేవ చేశారన్నారు. జెపి నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. తను జన్మించిన ఊరు నుంచి బతుకుదెరువు కోసం హన్మకొండ వచ్చి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, కమ్యూనిస్టు గా జెపి నగర్ కాలనీ ఆవిర్భావంలో మొదటి పార్టీ సభ్యుడు గా సేవలు అందించారన్నారు. తమ కుటుంబాన్ని కమ్యూనిస్ట్ కుటుంబంగా నిలబెట్టడంలో, ప్రజలకుసేవలు అందించటంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

రఘుపతి లేనిలోటు పూడ్చుకోలేనిదని అన్నారు. ఆయనకు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, చుక్కయ్య, వీరన్న, లింగయ్య, తిరుపతి, భాను నాయక్, మండల కమిటీ సభ్యులు సారంగాపని, అలకుంట్ల యకయ్య, నోముల కిషోర్, బొల్లారం సంపత్, అలకుంట్ల మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమరస్వామి, శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు, గుడిసేవాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంస్కారం లేని విద్య నిరర్థకం : సీపీ ఏవి రంగనాథ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎంత గొప్ప చదువులు చదివినా క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత, సంస్కారం లేని విద్య నిరర్ధకమని వరంగల్ నగర పోలీసు కమీషనర్ ఏవి.రంగనాథ్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్ మాంటిస్సరి స్కూల్ లో జరిగిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఉపాధ్యాయులు మంచి క్రమ శిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలను అదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకు వచ్చి ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు అరూరి రమేష్, గండ్ర వెంకటరమణా రెడ్డి, కార్పొరేటర్ గుగులోతు దివ్యరాని రాజునాయక్ లు మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రంలో ఒక మంచి పాఠశాలను నెలకొల్పి తల్లిదండ్రుల కలలను నెరవేర్చేందుకు, విద్యార్థులను గొప్ప విద్యావంతులుగా తీర్చిదిద్దడం మాంటిస్సోరి పాఠశాల వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరీ ప్రైమ్ స్కూల్ ఛైర్మెన్ జోస్ నెందుతుడుం, ప్రెసిడెంట్ గండ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్స్, సీనియర్ ప్రిన్సిపాల్, జూనియర్ ప్రిన్సిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వనదేవతలకు వందనం

ముగిసిన మినీ మేడారం జాతర

వేలాదిగా తరలివచ్చిన భక్తులు





నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం లో మూడో రోజు శనివారం భక్తులతో పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. గత మూడు రోజుల నుండి మినీ మహా జాతర కొనసాగుతుండడంతో భక్తులుమేడారంకు మూడవరోజు పోటెత్తారు. వివిధ ప్రాంతాలైన తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర,మధ్యప్రదేశ్ ఝూర?ండ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చి పల్లులను దర్శించుకున్నారు. ముందుగా జంపన్న వాగులో గంగ స్థానాలు ఆచరించి తడిబట్టలతో గద్దెల వద్దకు చేరుకొని శివసత్తుల పూనకాలతో గద్దెలవద్దకు చేరుకుని తల్లులకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు ఎత్తు బెల్లం పుట్టు వెంట్రుకలు కానుకలు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర పరిసర ప్రాంతాలను కలియ తిరిగారు. భక్తులు ముక్కులు చెల్లించేందుకు మేకలను తల్లులకు నైవేద్యంగా సమర్పించారు.

అనంతరం కుటుంబ సమేతంగా చిన్న భక్తులు ఆడి పాడారు శివత్తుల గుణకాలతో జాతర మొత్తం మార్మోగింది అనంతరం వంటలు చేసుకుని విడిది చేసి తిరుగు ప్రయాణమయ్యారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట గ్రామం మున్సిపాలిటీగా మారిన దగ్గర నుండి దళితులైన తమ డివిజన్ ప్రజలకుగానీ చదువుకున్న యువకులకు మున్సిపాలిటీలో , మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి ఉపాధి అవకాశాలు లభించలేదని, పేద దళితులమైన తమకు కూడా మున్సిపాలిటీలో తగిన ప్రాధాన్యత ఇస్తూ తమకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కమిషనర్ రవీందర్ కి 7వ డివిజన్ కొనాపూరం యువకులు అజయ్, నిఖిల్, కుమార్ లు వినతిపత్రం అందజేసిన అందజేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు ఆకుల మనోజ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు చిటురి రాజు, బీజేపీ నాయకులు కొండేటి సత్యం పాల్గొన్నారు.



పోటీపరీక్షలకు ఉచిత శిక్షణ ప్రారంభం : కేయూ రిజిస్ట్రార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఉద్యోగాల కొరకు ప్రకటన విడుదల చేసిన క్రమంలో కేయూ విద్యార్థుల కొరకు ఫ్రీకోచింగ్ నిర్వహిస్తున్నట్లు కేయూ రిజిస్ట్రార్ టి.శ్రీని వాసరావు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శిక్షణ కొరకు వివిధ విభాగాల నుంచి 1000 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా కానిస్టేబుల్, ఎస్సై ప్రాథమిక పరీక్షలు దాదాపు 300 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి దేహదారుఢ్య పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. గ్రూప్స్, ఎస్సై, కానిస్టేబుల్, జేఎల్, డిఎల్, పాలిటెక్నిక్ ప్రిపేర్అయ్యే అభ్యర్థుల కొరకు జనరల్ స్టడీస్‌కు ఫ్రీకోచింగ్ మరలనిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్సిటీలో చదువుతున్న మొదటి సెమిస్టర్ విద్యార్థులు ఈ నెల 13వ తేదిలోపు సంబంధిత విభాగాధిపతి సంతకం ద్వారదర ఖాస్తు నమోదు చేసుకోవాలని కేయూ ఫ్రీ కోచింగ్ సంచాలకుల కార్యాలయంలో డాక్టర్ టి.నాగయ్యకు సమర్పించాలని రిజిస్ట్రార్ తెలిపారు. దీనికి సంబంధించిన దరఖాస్తు వెబ్‌సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు.

కళ్యాణీ హాస్పిటల్లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు

డాక్టర్ పర్చ అంజనీదేవికి వైద్య విధానంలో మూడుతరాల అనుభవం



నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా కళ్యాణీ హాస్పిటల్లో హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ పర్చ అంజనీదేవిఆధ్వర్యంలో ఉచితక్యాన్సర్ పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా అంజనీదేవి మాట్లాడుతూ ఆరు గురు మహిళలకు ఉచితంగా ప్యాప్‌స్మియర్ (గర్భాశయ ముఖద్వారాపరీక్ష) పరీక్ష చేసి వారికీ తగు సూచలను చేసామన్నారు. ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధికి ఎన్నో ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని, క్యాన్సర్‌వచ్చిన మహిళలు కంగిపోవాల్సిన అవసరం లేదని తెలిపారు. డాక్టర్లు స్వేచ్ఛ, శ్రీదేవి, ఐశ్వర్య, అనూషలు మహిళలకు కాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారన్నారు. డాక్టర్ అంజనీదేవికి వైద్య విధాన పరంగా మూడుతరాలుగా అనుభవం ఉంది. కల్యాణి హాస్పిటల్ లో ఇప్పుడు గర్భిణీ స్త్రీలకు కాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పిస్తున్నారు.

బలవర్ధకమైన ఆహారం అందించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

చిన్న పిల్లల ఎదుగుదల,ఆరోగ్యం కోసం బలవర్ధకమైన ఆహారం అందించాలి అని అంగన్వాడీ కార్యకర్త ఉపేంద్ర అన్నారు. మండలంలోని గోపనపల్లి అంగన్వాడీ సెంటర్-1 లో శనివారం అంగన్వాడీ టీచర్ ఉపేంద్ర ఆధ్వర్యంలో ఆర్.ఐ. మరియు వి.హెచ్.ఎన్.డి. కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7 నెలల నుండి 3ఏళ్ల పిల్లలకు 16 గుడ్లను పంపిణీ చేశారు.అలాగే పిల్లల బరువు, ఎత్తును తూచడం జరిగింది.అనంతరం పిల్లల ఆరోగ్యం కోసం బలవర్ధకమైన ఆహారం అందించాలని, పరిశుభ్రంగా ఉంచాలని పిల్లల తల్లులకు సూచించారు. ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ సెంటర్ కు తీసుకొని వచ్చి పిల్లల బరువు, ఎత్తులను క్రమం తప్పకుండా పరీక్షించడం ద్వారా వారి ఆరోగ్య స్థితిని కూడా తెలుసుకోవచ్చని అవగాహన కల్పించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు వనం పుష్ప కుటుంబాన్ని శనివారం తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు పరామర్శించారు. కాశిబుగ్గలోని మతురాలి నివాసానికి వెళ్లిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు పుష్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు, పరామర్శించిన వారిలో ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకిని సమ్మయ్య, మానుపాటి రమేష్, వరంగల్ సొసైటీ అధ్యక్షుడు ఓని సదానందం, తదితరులు ఉన్నారు.

కాజీపేట గోపా మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హన్మకొండ / కాజీపేట



గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్(గోపా) హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ ఆదేశానుసారం శనివారం కాజీపేట మండల కమిటీ ని మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. కాజీపేట గోపా కార్యాలయం జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని రాజేందర్ గౌడ్, గౌని సాంబయ్య గౌడ్ లు హాజరయ్యారు. మండలగౌరవ అధ్యక్షుడిగా సోమిడికి చెందిన చిర్ర నర్సింగ్ గౌడ్, గౌరవ సలహాదారుగా బుర్ర శ్రీనివాస్(కాజీపేట), ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి రాజేష్(సోమిడి), బైరి రాజు(మడికొండ), ప్రధాన కార్యదర్శిగా బండి రాజు గౌడ్(టేకులగూడెం), సహాయ కార్యదర్శులగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ (కడిపికొండ), మాచర్ల క్రాంతి కుమార్ (తరాలపల్లి), కోశాధికారిగా బుంగాని రాజేంద్రప్రసాద్ (మడికొండ), కార్యవర్గ సభ్యులుగా మారగొని విజయేందర్ (కాజీపేట), గడ్డం రఘువీర్ (రాంపూర్), పూజారి రంజిత్ (బట్టుపల్లి), బత్తిని శ్రీధర్ (కడిపికొండ) కళ్లెపు రాజేష్ గౌడ్ లను (మడికొండ)లను ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.

బిల్డింగ్‌పై నుండి పడి విద్యార్థికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రేగు పండ్లు తెంపబోయి బిల్డింగ్ పైనుంచి పడి తీవ్ర గాయాలైన సంఘటన, మండలంలోని చింతలపల్లి గ్రామ శివారులో గల మోడల్ స్కూల్లో శనివారం చోటుచేసుకుంది .స్థానికులు ఎస్సై జక్కుల పరమేష్ కథనం మేరకు ,దామర గ్రామానికి చెందిన అఖిల్ ఆరవ తరగతి విద్యార్థి, రేగు పనులు తెంపడానికి బిల్డింగ్ పైకి వెళ్లి ,తెంపే క్రమంలో పట్టు తప్పి కింద పడడంతో, తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన ఉపాధ్యాయులు అతనిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లారు కానీ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేపిస్తున్నారు.

అన్యాయంపై ప్రశ్నిస్తే కక్ష్య సాధింపు చర్యలా...?

నాకు రక్షణ కల్పించండి : కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ఏనుగల్లు గ్రామంలో గత నెల రోజులుగా రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా సాకరిబోర్డు గుట్టకు మంత్రి దయాకర్‌రావు బావ తమ్ముడైన తక్కలపల్లి భాస్కరరావు అక్రమంగా మొరం తరలిస్తున్న క్రమంలో మండల తహశీల్దార్‌కు నేను ఫిర్యాదు చేయడం వల్ల నాపై కక్షతో మా ఇంటి ఖాళీ స్థలమును ఆక్రమించుకొనుటకు జెసిబితో పెద్దపెద్ద గుంతలు తీయిస్తున్నాడు.ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నన్ను నాకుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. భాస్కర్ రావు, ఆయన అనుచరుల వల్ల నాకు ప్రాణ భయం వున్నందున చట్టరీత్య రక్షణ కల్పించాలని కోరారు.

రెడ్డి రైతు సంఘం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన రెడ్డి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా రేవూరి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికవ్వగా, ప్రధాన కార్యదర్శి గా జిన్నా రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, రైతులకు ఎరువులు, విత్తనాలు, మార్క్‌ఫెడ్ ద్వారా అందించేందుకు రైతులకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, అడహక్ కమిటీ సభ్యులు, రెడ్డి రైతుసంఘం సభ్యులు పాల్గొన్నారు.

అడ్జెస్టు ప్రొఫెసర్‌గా అచ్చయ్య నియామకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఫార్మసీ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య గార్లపాటి అచ్చయ్యను అడ్జెస్టు ప్రొఫెసర్‌గా నియమిస్తూ కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటి కొండ రమేష్ ఉత్తర్వులు అందచే సారు. ఈ మేరకు ఆయన ఉత్తర్వులు పత్రాన్ని అందుకున్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు కాంగ్రెస్ ధర్నా

నవతెలంగాణ-దామెర

ఏసిడి విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని రైతులకు నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ ధర్నా దామెర మండల కేంద్రంలో శనివారం ఇటీవల ప్రభుత్వము విధించిన ఏ సి డి విద్యుత్ చార్జీలను వెంటనే రద్దుచేసి రైతులకు నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ ఇవ్వాలని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఎడాపెడా విద్యుత్ ఛార్జీలను పెంచుతూ ఇవి చాలవన్నట్లు ఏసిడి విద్యుత్‌చార్జీల పేరుతో వినియోగదారులను ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రైతులకు ఉచిత కరెంటు పేరు చెబుతూ 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని కనీసం రోజులో 12 గంటలైనా ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి



కేసీఆర్ బిఆర్ఎస్ పెట్టి దేశమంతా ఉచిత కరెంటు ఇస్తామన్నారు. సొంత రాష్ట్రంలో 12 గంటలు ఇచ్చిన సమయం లేదు కానీ దేశమంతా ఎలా ఇస్తారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతము కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉంటే దేశ ప్రజలను మరో మారు ముఖ్యమంత్రి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుతం కరెంటు సరఫరా లేక రైతుల పంటలుఎండిపోతున్నా యని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రజలపై మోపిన ఏసిడి చార్జీలను రద్దు చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ 24 గంటలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విద్యుత్ ఏఈకి వినతిపత్రం సమర్పించాం. తర్వాత పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు జక్కుల ఇందిరా, ఎన్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి,ఇంగే నాగేశ్వరరావు, దువాసి రాజేందర్, దామెర శంకర్, లింగారెడ్డి, నల్ల రాజు, కిరణ్, నల్ల సుధాకర్, బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు పథకాలు అందలేదు కేసీఆర్ సారు

వైయస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



నవతెలంగాణ-సంగెం

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రకటించడానికే కేసీఆర్ సార్ ఉన్నారు. కానీ పేద ప్రజలకు ఒక్క పథకం దరిచేరలేదని వైయస్సార్ టి పి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం మండలంలో ఆమె ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగింది. తీగరాజుపల్లి, గవిచర్ల, కాపుల కనపర్తి, గుంటూరుపల్లి మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాపులకనపర్తి గ్రామంలో మాట ముచ్చట నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి వారికి ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ పాలనలో పేద ప్రజలకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని మండిపడ్డారు. జీరో వడ్డీకే మహిళలకు రుణాలు అధికారంలోకి వస్తే ఇస్తామన్నారు. కేసీఆర్ మాట తప్పారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంతవరకు పేదలకు అందలేదన్నారు. ఇంటికో ఉద్యోగం ఊసే లేదు విద్యుత్తు చార్జీలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతున్నారు. మరోసారి గద్దెను ఎక్కడం కోసం దళిత బంధు తీసుకొచ్చారని దీనివల్ల పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వైఎస్ఆర్‌ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎంఅయిన తర్వాత పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. కేవలం తన కుటుంబానికి మాత్రమే న్యాయం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టి పి జిల్లా నాయకులు నాడెం శాంత కుమార్, పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ మల్లేశం, మండల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నాయకుడి అరెస్టు అమానుషం

పీడీఎస్‌యూ కేయూ సెక్రటరి కామగోని శ్రావణ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిళి వెంకటొరెడ్డి అక్రమ అరెస్టు అమానుషమని పీడీఎస్‌యూ వరంగల్ నగర అధ్యక్షుడు రాచకొండ రంజిత్, కేయూ సెక్రటరి కామగోని శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాలు అనే ప్రత్యేక అంశంపై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 9 సంవత్సరాలు కావస్తున్న నేటికీ విద్యారంగంలో అనుకున్న ప్రగతిని సాధించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే మా రాష్ట్రంలో మా బతుకులు బాగు పడుతాయనీ అనుకున్న విద్యార్థిలోకం నేడు తీవ్ర నిరాశలో కూరుకుపోయందన్నారు. సమైక్య పాలనలో మా బతుకులు బాగుపడవని ఆనాడు విద్యార్థి లోకం ముందుండి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నేడు విద్యారంగానికి యేటికి యేట నిధులను తగ్గి స్తూ పేద, బడుగు బలహీన వర్గాలను విద్యకు దూరం చేయాలనే ఆలోచనలో కెసిఆర్ సర్కారు పనిచేస్తుందనీ మండిపడ్డారు. ఒకపక్క బడ్జెట్‌లో విద్యకు అరకొర నిధులను కేటాయిస్తూ, మరోపక్క ప్రైవేట్ యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు ఉచిత నిర్బంద విద్యను అందిస్తానని చెప్పిన కెసిఆర్ నేడు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులను కేటాంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అలాగే తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా శనివారం ఉదయాన్నే పిడిఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకట్ రెడ్డిని అన్యాయంగా ఇంటికి వెళ్లి అరెస్ట్ చేయడం చాలా దూర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఆయన అరెస్టును మేధావి, విద్యార్థి వర్గాలు ఖండించాలని వెంటనే మొగిలి వెంకట్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆత్మకూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి,సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వం బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శనివారం ఆత్మకూర్ గ్రామంలో రూ.3కోట్ల 60 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు మరియు సైడు కాల్వల నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు కాలనీలలో కాలినడకన తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటు అభివద్ధి పనులను పరిశలించారు.ఆత్మకూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు.నాణ్యమైన పనులు చేపట్టి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ...

ఆత్మకూర్ గ్రామంలో మరణించిన తాళ్ళ రవి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అదేవిధంగా కామారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు జన్ను సుధాకర్ తండ్రి కొమ్మాలు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గ్రామంలో కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్కర్సు లింగమూర్తి ని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,పాక్స్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుల్లోజు కుమార్ స్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, కామారం సర్పంచ్ కోట స్వరూప సంజీవ,అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు,పొగాకుల సంతోష్ గౌడ్, రేవూరి ప్రవీణ్ రెడ్డి పంచాయతీరాజ్ డిఈ,ఏఈ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు సారంగపాణి మృతి

అంత్యక్రియలో పాల్గొన్న మందకష్ణ మాదిగ



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ కౌన్సిల్ మెంబర్ కొండేటి సారంగపాణి అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసుకున్న మందకష్ణ మాదిగ శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని సారంగపాణి స్వగహంలో మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సారంగపాణి అంత్యక్రియలో పాల్గొని పాడెను మోశారు. ఈ సందర్భంగా మందకష్ణ మాదిగ మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సంఘం కార్యక్రమాలలో తమతో పాటుగా జాతి కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. సారంగపాణి మాదిగ మతి సంఘానికి తీరనిలోటని బాధాప్త హదయంతో ఆవేదన వ్యక్తంచేశారు. తాను విడిచిన కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ జయకర్ మాదిగ, ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాది గ, ఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ బీర్రు మహేందర్ మాదిగ, కందిక విజయ్ మాదిగ, గోలి సుధాకర్, సురేందర్, జక్కి శ్రీకాంత్, బరిగల బాబు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ మిల్లుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని తిర్మాలయపల్లి గన్నారం గ్రామాల మధ్యలోని ప్రభు త్వ స్థలాన్ని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా ఆర్డీఓ మహేందర్ జి పరిశీలించారు. 369, 370, 371, 373 లోని 43 ఎకరాల ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆయిల్ పామ్ మిల్లు, ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని వివరించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ రానున్నట్లు పేర్కొన్నారు. వారితో పాటు తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, తిర్మాలయపల్లి సర్పంచ్ గజ్జవెల్లి అనంత ప్రసాద్, గన్నారం సర్పంచ్ కుక్కల భాస్కర్, ఆర్ఐ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి, తదితరులు ఉన్నారు.

జిపి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్య నరేష్

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్య నరేష్ ఎన్నికయ్యారు. శనివారం పబ్లిక్ గార్డెన్లో జరిగినది సమావేశంలో నెక్కొండ మండ లంలో మహబూబ్ నాయక్ తండా కారోబార్ గా పనిచేస్తున్న భూక్య నరేష్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నెక్కొండ గ్రామ పంచాయతీకి చెందిన సింగం హైమ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహిళా కన్వీనర్ గా, ఈదునూరి సాయిలు జిల్లా సహాయ కార్యదర్శిగా, మేరుగు మదారును జిల్లా కమిటీ సభ్యులుగా వరంగల్ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తామని, ఎన్నికకు పట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య తదితరులకు కతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని షాపూర్ గ్రామంలో శనివారం 35 లక్షలతో సీసీ రోడ్డు పనులను జెడ్పిటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందన్నారు. పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంగెం మండలానికి అధిక నిధులు కేటాయించినందుకు కతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షులు కందగట్ల నరహరి, సర్పంచ్ సట్ల రాజు, మాజీ సర్పంచ్ పేరాల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, చిరంజీవి, విజేందర్,వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యా సదస్సు జయప్రదం చేయండి

నవతెలంగాణ-నెక్కొండ

ఈనెల 5న నేడు హన్మకొండలోని డైట్ కళాశాల నందు జాతీయ విద్యా విధా నం 2020' అనే అంశంపై తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ వరంగల్ హనుమకొండ జిల్లా శాఖల ఆధ్వర్యంలో విద్యా సదస్సు జరుగుతుంది . ఈ సదస్సులో ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతారు. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం వల్ల పేదలు విద్యకు దూరమయ్యే ప్రమాదం కలదు .విద్యలో వెనుకబడిన విద్యార్థులకు వత్తి విద్యలను నేర్పడం, ఆన్లైన్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పేదలు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రాథమిక విద్యను మాతృభాషలో బోధించాలని పేర్కొన్ననూ, దానిని తప్పనిసరి చేయకపోవడం వల్ల అది అమలు కావడం జరగదు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయనందున వెనుకబడిన వర్గాలకు నష్టం కలుగుతుంది.

పూర్వ ప్రాథమిక విద్య గురించి గానీ, ఉపాధ్యాయుల, అధ్యాపకుల నియామకం గురించి గానీ ప్రస్తావన చేయకపోవడం, విద్యను ఒక హక్కుగా గుర్తించకపోవడం, విద్యకు గ్రాంట్లు తగ్గించడం, స్కాలర్షిప్ల ప్రస్తావన లేకపోవడం, విద్యలో రాష్ట్రాల హక్కులను గౌరవించకపోవడం, దేశంలో గల వైవిధ్యాన్ని చూడ నిరాకరించడం మొదలైన కారణాలవల్ల పెను ప్రమాదం ఉన్న నేపథ్యంలో జరిగే ఈ సదస్సుకు ఉపాధ్యాయులు ,విద్యా అభిమానులు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా కోరుతున్నాము.

గౌరవ వేతనం పెంపు అభినందనీయం

నవతెలంగాణ-ఐనవోలు

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెట్టే కుక్ కం హెల్పర్ల (వంట సహాయకుల) గౌరవ వేతనం వెయ్యి రూపాయల నుండి 3వేల రూపాయలకు పెంచడం పై టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అభ్యర్థన మేరకు జరిగిన అసెంబ్లీ సమావేశంలో పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు నెల గౌరవ వేతనం వేయి రూపాయల నుండి 3వేల రూపాయలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పుడు దానికి సంబంధించినటువంటి జీవో ఈ ఆర్థిక సంవత్సరానికి (2022-23) రాష్ట్రంలో పనిచేస్తున్న 54201 మంది కష్టాన్ని గుర్తించి వారి జీతం వెయ్యి రూపాయల నుండి మూడు వేల రూపాయలుగా పెంచుతూ జీవో ఇవ్వడంపై ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కేంద్రం వాటా 600, రాష్ట్ర వాటా 400 కలిపి మొత్తంగా 1000 రూపాయలు ఇచ్చేవారని, ఇప్పుడు ఈ మూడు వేల రూపాయలలో కేంద్రం వాటా 600 రూపాయలు గాను రాష్ట్ర వాటా 2400 రూపాయలు గాను ఇస్తున్నట్లు జీవోలో తెలియజేశారు. వంట సహాయకుల కష్టాన్ని గుర్తించి వారికి తెలంగాణ ప్రభుత్వం రెండు వేలు అదనంగా ఇవ్వడాన్ని ఆహ్వానిస్తున్నట్లు లింగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పార్టీ నేతకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

నడికూడ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్ బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయ్యి హన్మకొండలోని శ్రీనివాస పినాకిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులని అడిగి తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. అతనికి మెరుగైన వైద్యం అందిచాలని వైద్యులకు తెలిపారు. బిఅర్ఎస్ నాయకులకి, కార్యకర్తల కి ఎలాంటి ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే వెంట నడికూడ మండల బిఅర్ఎస్ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, దళితబంధు జిల్లా సభ్యులు మచ్చ రవీందర్, దళితబంధు మండల కో ఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటా




నవతెలంగాణ-ఆత్మకూరు


తెలంగాణ ఉద్యమకారుల నాయకులకు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మల్లికార్జున్ అనారోగ్యం ఉండగా వారిని కలిసి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గోరంట్ల సంజీవులు అనే ఉద్యమకారుడు ఇటీవల పరవపదించగా వారి స్వగహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో ఎవరికీ ఏ ఆపద వచ్చినా ఎటువంటి సహాయం కావాలన్నా ఏ సమయం లోనైనా నన్ను సంప్రదిస్తే అండగా ఉంటానని భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాయరాకుల సాయిలు,వార్డు మెంబర్ బొడ్డు కాశీనాథం, రాయరాకుల చంద్రమౌళి, సంపత్, శ్రీధరుతోపాటు తదితరులు పాల్గొన్నారు.


పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-రాయపర్తి

10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆ దిశగా ఉపాధ్యాయులు కషి చేయాలని డిసిఈవి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి అన్నారు. శనివారం వరంగల్ విద్యాశాఖ అధికారి వాసంతి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి మారిన పరీక్ష వి ధానంపై ఉపాధ్యా యుల తో ఓరియం టేషన్ ప్రోగ్రాంని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్ష పేపర్ పై అవగాహన కల్పించా లన్నారు. పాఠ్యాంశాలపై విద్యార్థులకు పూర్తిపట్టు వచ్చే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థులు 10 శాతం జిపిఏ సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పరీక్ష విధానాన్ని వివరించాలని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉమాదేవి, ఈసీఇబీ అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్ శ్రీధర్, రిసోర్స్ పర్సన్స్ అనురాధ, మహేశ్వర్, కుమారస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, ఎమ్మార్సీ సిబ్బంది జేరిపోతుల యాకయ్య, ఐత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బిజ్జ కన్నయ్య భార్యకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 22,000/-రూ చెక్కును శనివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మండల వైస్ ఎంపీపీ తాతా గణేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం కోయగూడెంలో సూర్ణపాక రంగయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు కె సోమిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వీరబోయిన సంపత్, చాట్ల వెంకన్న, తొట్టి కష్ణ, మాజీ సర్పంచ్ ఇర్ప నాగేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సేవాధృక్పథం అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాదక్పథం అలవర్చుకుని పేదలకు తమకు తోచిన స్థాయిలో సహాయం అందించాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు మాదారపు వేణుగోపాల్ అన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ సెక్రటరీ దామెర సురేష్- శ్రీదేవి పెళ్లిరోజు సందర్భంగా శనివారం బంగారు చెలిమి తండాలోని 52 మంది మహిళలకు చీరలు, విద్యార్థులకు పుస్తక సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయాలన్న మంచి గుణం అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ కృష్ణమూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ బాలు, బానోత్ బీమా నాయక్, సునిత, ధరావత్ శ్రీను పాల్గొన్నారు.



సీతారాంపురం పాఠశాలలో ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-మరిపెడ

పండిత జాక్ ఆదేశాల మేరకు , శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురంలో ఉపాధ్యాయ అప్గ్రేడేషన్ ఇవ్వనందున నిరసన తెలిపే కార్యక్రమంలో భాగంగా తెలుగు పండిట్లు వెంకన్న, సురేష్ , హిందీ పండిట్లు సఫియా బేగం, ఉమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి 9,10 తరగతుల బహిష్కరణ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మరియు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, స్టాఫ్ సెక్రెటరీ విజయలక్ష్మి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు తేదీ ఈనెల ఫిబ్రవరి 10 వరకు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2022 - 23 సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ , ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజు తేదీలు ఈ నెల ఒకటి నుంచి ప్రారంభమైనది. ఈనెల 10వ తేదీ వరకు చివరి తేదీగా కలదు. అడ్మిషన్ పొందినటువంటి విద్యార్థినీ విద్యార్థులు మీ సేవ కేంద్రంలో గానీ లేదా ఇతర ఆన్లైన్ సెంటర్లో గానీ మీ యొక్క అడ్మిషన్ నెంబర్ సహాయంతో పరీక్ష ఫీజును చెల్లించు కోగలరు. ఎస్ఎస్సికి సంబంధించి ప్రతి పేపర్ కు రూ.100/- చొప్పున మరియు ఇంటర్ కు సంబంధించి ప్రతి పేపర్ కు రూ. 150/- చొప్పున ఆన్లైన్ కేంద్రంలో చెల్లించుకోగలరు. పరీక్ష ఫీజు కట్టిన విద్యార్థులు మాత్రమే ఏప్రిల్ లేదా మే నెలలో జరగబోవు పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది. కావున గడువు లోపల ఎలాంటి ఫైన్ లేకుండా మీ పరీక్ష ఫీజులు చెల్లించుకోగలరు. చెల్లింపు విషయంలో గానీ, ఇతర వివరాల కోసమై స్టడీ సెంటర్ జిల్లా పరిషత్ కేసముద్రం విలేజ్ పాఠశాలలో కొత్త జగన్మోహన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు, బండారు నరేందర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్,జిల్లా పరిషత్ కేసముద్రం విలేజ్ పాఠశాల సంప్రదించగలరు.

రేపు ఎస్బిఐ,ఎల్ఐసి కార్యాలయాల ఎదుట ధర్నా : జంగా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అదాని కంపెనీల వ్యవహారం పట్ల నిరసనగా సోమవారం ఎస్బిఐ, ఎల్ఐసి కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, పిసీసీ మెంబర్లు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి రజక సంఘం సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన ఎదునూరి భూలక్ష్మి (భర్త కిష్టయ్య) మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి లింగాల గణపురం గ్రామ రజక సంఘం తరపున 5000/- ఆర్థిక సహకారం శనివారం అందించారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు వీరయ్య, నాగరాజు, వెంకటేష్, లింగరాజు ,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ నియమాలు 2022 ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-గార్ల

ఆదివాసీలకు వ్యతిరేకంగా ప్రధాని మోడీ ఇటీవల తీసుక వచ్చిన అటవీ సంరక్షణ నియమాలు 2022 చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎఐకేయంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సక్రు అధ్యక్షతన శనివారం జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో అయన మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు అడవులను ధార దత్తం చేసి అటవీ హక్కులను నిర్వీర్యం చేసేందుకు అటవీ సంరక్షణ నియమాలు 2022 ను తీసుక వస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పోడు సాగుదారులు సాగు చేస్తున్న భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, అటవీ హక్కుల రక్షణకై ఆదివాసీలు పేదలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనేక దశాబ్దాలుగా జిల్లాలోని గూడూరు మండలం దొరవారి తిమ్మాపురం లో సేద్యం చేస్తున్న ఆదివాసీల భూములను బలవంతంగా ఫారెస్ట్ అధికారులు ఖాళీ చేయమన్నారని, మైదాన ప్రాంతాలలో గుడారాలు వేసుకొని ఉండాలని చెప్పి, ఆ గ్రామంలో ఉన్న ఇండ్ల కు, వ్యవసాయ బావులకు ఉన్న విద్యుత్తును కట్ చేయటం దారుణమని అన్నారు. ఫిబ్రవరి 6న గార్ల లో, 13న జిల్లా కేంద్రంలో, 20న హైదరాబాదులో జరిగే ధర్నాను ఆదివాసీలు, సాగు దారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ నాయకులు కందునూరి శ్రీనివాస్, జంపాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మద్దివంచ జీపీతీకి నిధులు చేయాలని వినతి

ఎన్డి సర్పంచ్ పై అధికార పక్షానికి వివక్షత

నవతెలంగాణ-గార్ల

న్యూడెమోక్రసి పార్టీ సర్పంచ్గా ఉన్న మద్దివంచ గ్రామ పంచాయతీకి అధికార పార్టీ నిధులు మంజూరు చేయకుండా వివక్షత చూపిస్తుందని సర్పంచ్ కుసిని బాబురావు అన్నారు.ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ క్రింద మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ లలో సిసి రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు కాగా మద్దివంచ పంచాయతీకి సైతం నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎంపిడివో రవీందర్ కు శనివారం సర్పంచ్ కుసిని బాబురావు అధ్వర్యంలో న్యూడెమోక్రసి పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి ఈ పంచాయతీలో యాభై లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈ జి ఎస్ పనులు చేపట్టామని మద్దివంచ పంచాయతీ కి రావాల్సిన పర్సెంటేజ్ నిధులు 20 లక్షల రూపాయల నిధులు రావాల్సి ఉన్న మద్దివంచ పంచాయతీ కి నిధులు మంజూరు చేయకుండా మిగతా19 పంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణం కు నిధులు మంజూరు చేసి వివక్షత చూపిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ లావుడ్యా భీముడు నాయక్, ఎన్ డి మండల కార్యదర్శి జడ సత్యనారాయణ, నాయకులు గౌని భద్రయ్య,చంద్రయ్య, రాంబాబు, నయీం తదితరులు ఉన్నారు.

అల్పాదాయ వర్గాలకి వరం పెరటి కోళ్ల పెంపకం

నవతెలంగాణ-కురవి

పశుసంవర్ధక శాఖ ద్వారా మంజూరైన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం కురవి మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో జరిగింది. సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కురవి జడ్పిటిసి బండి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పశుసంవర్ధకశాఖ ద్వారా మంజూరైన ఒక వెయ్యి పెరటి కోళ్లను గ్రామంలోని అత్యంత నిరుపేదలైన షెడ్యూల్డ్ కులాలకు చెందిన 50 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 20 కోళ్ల చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన దళితుల అభ్యున్నతికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తదనంతరం సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ ద్వారా తమ గ్రామానికి కోళ్లను మంజూరు చేయించిన గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ కి తమ కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా, మండల పశు వైద్య అధికారులు సుధాకర్, రాంచందర్,రాజేష్, స్థానిక ఎంపీటీసీ గుగులోత్ జ్యోతి ఇస్న నాయక్, కో ఆప్షన్ సభ్యులు యాకూబి, రంజాన్,వార్డు సభ్యులు రాంబాబు, భవాని, వెంకటలక్ష్మి, జాఫర్ ఖాన్, రాజు,వసంత,కార్యదర్శి రాము పాల్గొన్నారు.

8న జిల్లా విస్తృత సమావేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం నేడు 3 వేలకు వేతనాలు పెంచిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శనివారం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జగన్నాథం భవనంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వేతనాల పెంపు జీవో నెం.8ను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 8న జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమ్మేట రాజమౌళి, దుండి వీరన్న, కందునూరి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, చింతా మౌనిక, గుగులోత్ సరోజ, తాడబోయిన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

లో వోల్టేజ్ సమస్యకు చెక్ - మంత్రి ఎర్రబెల్లి కృషితో తొర్రూరు(జె)కు సబ్ స్టేషన్ మంజూరు - ఎంపీపీ నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రైతు సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం కషి చేస్తుందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. మండలంలోని తొర్రూరు జె గ్రామానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సబ్‌స్టేషన్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ తొర్రూరు, శాతాపురం,దుబ్బతండా ఎస్సీలతో పాటు తొర్రూరుకు సమీపంలో ఉన్న గ్రామాల్లో విద్యుత్ లో వోల్టేజీ సమస్యతో రైతులు ఇబ్బందులు పడేవారని, లో వోల్టేజ్ సమస్యకు చెక్ పెట్టేందుకు తొర్రూరుకు మంత్రి ఎర్రబెల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేశారని తెలిపారు. రైతుల విజ్ఞప్తి మేరకులో వోల్టేజి సమస్యను పరిష్కరించి వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరు గ్రామానికి రూ, రెండు కోట్ల 48 లక్షల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించారని అన్నారు. సబ్ స్టేషన్ ఏర్పాటుతో లో వోల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. లో వోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు



మంత్రి ఎర్రబెల్లి నియోజకవర్గంలో అనేక సబ్ స్టేషన్లను మంజూరు చేయించారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిద్దేందుకు మంత్రి ఎర్రబెల్లి కృషి చేస్తున్నారని తెలిపారు. తొర్రూరులో సబ్ స్టేషన్ ఏర్పాటుతో ఆ ప్రాంత ప్రజల చిరకాలపు కల నెరవేరిందని అన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు తొర్రూరులో సబ్ స్టేషన్ను మంజూరు చేస్తూ మంత్రి ఎర్రబెల్లి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలతో పాటు రైతులు మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ మంజూరు పట్ల హర్షం

లో వోల్టేజి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరులో సబ్ స్టేషన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, తొర్రూరు ఎంపీటీసీ మడిపల్లి కౌసల్య సోమయ్య, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మడిపల్లి వేణు, తొర్రూరు, శాతాపురం, దుబ్బ తండ ఎస్సీ గ్రామాల సర్పంచ్‌లు నాయిని మల్లారెడ్డి, పసులాది సుశీల వెంకటేష్, భూక్య యాకూబ్ నాయక్, తొర్రూర్ సొసైటీ వైస్ చైర్మన్ బానోతు రామ్ ధన్ నాయక్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సంతోష్, దుబ్బ తండ ఎస్సి ఉపసర్పంచ్ బానోతు కిషన్ నాయక్, శాతాపురం, దుబ్బ తండ ఎస్సీ గ్రామాల బిఆర్ఎస్ అధ్యక్షులు తోడేటి ఎల్లయ్య, బానోతు రమేష్ నాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పోరాటాల ఫలితమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు

8న జిల్లా విస్తృత సమావేశం - సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం నేడు 3 వేలకు వేతనాలు పెంచిందని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శనివారం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జగన్నాథం భవనంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వేతనాల పెంపు జీవో నెం.8ను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో, అప్పులు తెచ్చి వంటలు చేసి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగా 2022 మార్చి 15న అసెంబ్లీలో ముఖ్యమంత్రి వేతనాల పెంపు ప్రకటన చేశారన్నారు. వేతనాల పెంపు జీవో విడుదల చేయాలని యం.ఇ.ఓ, డి.ఇ.ఓ ఆఫీసుల ముందు ధర్నాలతో పాటు చలో హైదరాబాద్ కార్యక్రమాలు సిఐటియు చేసిందని గుర్తు చేశారు. పోరాటాల ఫలితంగా నేడు జీవో విడుదల చేసిందని, అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుండి వేతనాల పెంపును అమలు చేయాలనికోరారు. 8న జిల్లా కేంద్రంలో జరిగేవిస్తత సమావేశానికి మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమ్మేట రాజమౌళి, దుండి వీరన్న, కందునూరి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, చింతా మౌనిక, గుగులోత్ సరోజ, తాడబోయిన శ్రీశైలం పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం : మంత్రి దయాకర్

నవతెలంగాణ-దేవరుప్పుల

రాజ్యాంగం రూపకల్పన చేసి అన్ని వర్గాల ప్రజలకు పాలన దక్కే విధంగా హక్కులు చెందే విధంగా చేసిన మహనీయుడు భారత్ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పర్చిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు.యువ చైతన్య కమిటీ అధ్యక్షుడు చింత రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశం ఎన్నో సంవత్సరాల రాజుల పాలన అనంతరం బ్రిటిష్ పాలన తర్వాత స్వయంపాలన కోసం చేసిన పోరాటం తర్వాత పాలన అందరికి సమానంగా ఉండాలని నిరంతర కృషితో రాజ్యాంగాన్ని రూపొందించి అందరికీ దక్కే విధంగా కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.అదేవిధంగా మలిదశ ఉద్యమంలో మొదటగా ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంత్ చారిది ఇదే గడ్డ కావడం విశేషం. ఈ విగ్రహ ఆవిష్కరణకు కృషి చేసిన కామారెడ్డిగూడెం యువ చైతన్య యూత్ నాయకులను కొనియాడి సన్మానించారు.అనంతరం తొర్రూర్ జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత రాజకీయ రాజకీయ చైతన్యానికి అంబేద్కర్ స్ఫూర్తిని అన్నారు ప్రతి ఒక్కరూ అన్ని వర్గాలకు అన్ని హక్కులు చేరేవరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ విగ్రహానికి సహకరించిన దాతలు స్వర్గీయులు బిల్లా సోమిరెడ్డి కుమారులు,బిల్లా వెంకట్ రెడ్డి,గట్టు ప్రసాద్,ఆలకుంట్ల యాదగిరి,బబ్బూరి శ్రీకాంత్, మైదానం జోగేశ్వర్,ఇరుకుల సతీష్, మరాటి కృష్ణమూర్తిలను శాలువాతో సభాముఖంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గడ్డం సోమరాజు ఆధ్వర్యంలో చిందు యక్షగానం,లంబాడి అక్కలు వారి నత్య ప్రదర్శన, కోలాటా ఆటలతో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి, ఎంపీడీవో తాటి సురేష్,జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి,ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం,జెడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రామిరెడ్డి,గ్రామ సర్పంచ్ అంజమ్మ యాదవ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ నాయకులు కొల్లూరి సోమన్న,కోతి ప్రవీణ్,వంగ అర్జున్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం ప్రారంభించారు.అ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్ గంగదేవి గుడి నిర్మాణ పనులను,కంఠమహేశ్వర స్వామి ప్రహరీ గోడ రామాలయం ప్రహరీ గోడ ప్రారంభ పను లను,షేక్ బందగీ స్మారక భవనానికి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మరాటి కృష్ణ మూర్తి,బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోలుగురి రమేష్,నాయకులు ఓడపెల్లి రవి,బిళ్ళ వెంకట్రామిరెడ్డి, దుద్దులపరుశరాములు,తాటిపెళ్లి యాదగిరి, పురుషోత్తం, మరాటి యాదగిరి,చింత సోమయ్య, జేరిపోతుల సాయిలు,మేడ సోమనర్సయ్య, గడ్డం రాజు, కూతాటి నర్సింహ, గుండె రమేష్ పాల్గొన్నారు.

మహిళలు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ఉషా దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగ్గా లభిస్తాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి ఉషా దయాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక సాయిరాం జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిరుపేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమం ప్రారంభ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమం డాక్టర్ నాగవాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీమతి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఇంకా ఆర్థికంగా బలోపేతం కాలేదని, దీనికి తగిన చదువు లేకపోవడం,ఉద్యోగ అవకాశాలు లేకపోవడం ఒక కారణంగా మిగులుతుందని అన్నారు. ఉద్యోగ అవకాశాల పైన ఆధారపడకుండా ఇటువంటి ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెంది కుటుంబ సంరక్షణలో ముఖ్య భూమిక పోషిస్తారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు సహకారంతో తగిన వ్యాపార మార్గాలను ఎంచుకోవడానికి ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఇతర సంస్థల సహకారంతో ముఖ్యంగా బ్యాంకు వారి సహకారంతో తగిన ఆర్థిక సహాయం అందేలా ప్రణాళికను రూపొందించి వారికి అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ చేస్తున్న పనులను అభినందించారు. అనంతరంఆర్డీవో రమేష్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా, పట్టణ నిర్మూలన పేదరిక సంస్థ ద్వారా, బ్యాంకుల ద్వారా తగిన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు.జడ్పి ఫ్లోర్ లీడర్, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు సహాయ సహకారాలతో ఇప్పటికే అనేక మహిళా అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాలు అనేది నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని,మగ్గం ట్రైనింగ్ అనేది డిమాండ్ ఉన్న కోర్స్ కాబట్టి మంత్రి సహకారంతో ఇంకా ఆసక్తి గల మహిళలకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు అందించి వారు ఉపాధి పొందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మచంద్రయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మగ్గం వర్క్ అనేది చాలా డిమాండ్ ఉన్న వ్యాపారమని కాబట్టి తొర్రూరు పట్టణంలో కూడా వ్యాపారాన్ని విస్తృతపర చడానికి మహిళలు శిక్షణను పూర్తి చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నర్మద, ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్ జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ సిడిపిఓ హైమావతి, శ్రీవాణి ఎడ్యుకేషన్ సొసైటీ సురేష్ మహిళలు పాల్గొన్నారు.




యాసంగి కొనుగోళ్లకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2022-23 సంవత్సరంలో వచ్చే యాసంగి సీజన్ కొనుగోళ్ల కోసం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదరపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే యాసంగి సీజన్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గన్ని సంచులను సిద్ధంగా ఉంచుకోవాలని, అకాల వర్షాల నేపథ్యంలో టార్పాలిన్ కవర్లను కొనుగోలు చేసి ధాన్యం తరలించేందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యాన్ని భద్రపరుచుటకు ఏర్పాట్లు చేయాలని, ఎలక్ట్రానిక్ కాంటాలు, వేయింగ్ మిషన్స్, మాచరర్స్ మీటర్స్, ప్యాడి క్లీనర్స్, ధాన్యం కొనుగోలు చేసే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గత రబీ సీజన్లో (119) ఖరీఫ్ సీజన్లో (117) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈసారి కూడా 1999 సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు, అవసరమైన చోట మరిన్ని కొనుగోలు కేంద్రాలను పెంచేందుకు సిద్ధంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారి రోజా రాణి, మార్కెటింగ్ డిఎం నాగేశ్వరశర్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం సంధ్యారాణి, ఏపీడి నూరుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా పంపిణీ బియ్యం 8 నుండి ప్రారంభం

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి జనగామ జిల్లా పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు సరఫరా అయ్యే బియ్యాన్ని ఈనెల 8 నుండి రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని జిల్లా పౌరసర ఫరాల శాఖ అధికారి రోజారాణి శనివారం కలెక్టరేట్లో తెలిపారు. అర్హత గల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఎస్బిఐ,ఎల్ఐసి కార్యాలయాల ఎదుట ధర్నా : జంగా

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అదాని కంపెనీల వ్యవహారం పట్ల నిరసనగా సోమవారం ఎస్బిఐ, ఎల్ఐసి కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, పిసీసీ మెంబర్లు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

దుర్మార్గంగా స్థలాన్ని ఆక్రమించేందుకే తప్పుడు ఆరోపణలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్


దుర్మార్గంగా స్థలాన్ని ఆక్రమించేందుకే, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇదే గ్రామానికి చెందిన, మాజీ సైనికులు క్రిష్టారెడ్డి, సతీమణి మర్యాల సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో శనివారం మాట్లాడుతూ తన భర్త క్రిష్టారెడ్డి నాల్గు వార్, ఆపరేషన్ మెడల్స్ పొంది, ఆర్మీ లో సేవలు అందించి పదవీ విరమణ అనంతరం ఇదే గ్రామానికి చెందిన గోనెల వెంకన్న అనే వ్యక్తితన సన్నిహితుడితో కలిసి, గ్రామ పరిధిలోని 900 సర్వే నంబర్ లో రిజర్వాయర్ భూ సేకరణలో కోల్పోయిన దానికి నష్ట పరిహారం పొందినప్పటికీ, ఎకరా 14గుంటల భూమికి తాము ఆక్రమించినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, అంతే కాకుండా స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించి ఇబ్బందులకు గురి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలోనే ఈ భూమి విషయమై న్యాయస్థానంలో కేసు కూడా కొనసాగుతున్నదని పేర్కొన్నారు.

బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా పెండ్లి స్వామి

నవతెలంగాణ-జఫర్‌గఢ్

స్టేషన్ఘన్పూర్ టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నియోజవర్గ కోఆర్డినేటర్ గా పెండ్లి స్వామిని నియమించినట్లు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పెళ్లి స్వామి బీసీ సెల్ బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్గా నియమించడం జరిగింది. బీసీ సెల్ నియోజవర్గ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శనివారం క్యాంప్ ఆఫీసులో పుష్పగుచ్ఛమించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. బీసీల ఐక్యత పోరాడుతూ పార్టీని మరింత బలపైతానికి కృషి చేస్తానని, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాజయ్యను 5వ సారి ఎమ్మెల్యే చేయడానికి అహర్నిశలు పాటుపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ చైర్మన్ రాజు, పసునూరి మహేందర్ రెడ్డి, ఇల్లందుల శ్రీనివాస్, పొన్నాల నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని కూనూరులో గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై ఒకరోజు స్వయం పరిపాలన నిర్వహించారు. పదవ తరగతికి చెందిన 24 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ప్రధానోపాధ్యా యురాలిగా కుమారి బి. హరిత, డీఈవోగా మోడెం సాత్విక, ఉపాధ్యాయులుగా చరణ్ తేజ, శ్రీజ, మనీష్, తేజస్వి శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. అన్ని తరగ తులకు చెందిన పాఠ్యాంశాలను బోధిస్తూ, పాఠశాలను చక్కగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లా చారి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్ బా బు, చంద్రమోహన్, రవి, రాజేందర్ ,స్వరూప రాణి, కరుణశ్రీ, తదితరులు విద్యా ర్థుల ప్రదర్శన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మృతుని కుటుంబానికి రజక సంఘం సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందినఎదునూరి భూలక్ష్మి (భర్త కిష్టయ్య) మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి లింగాలగణపురం గ్రామ రజక సంఘం తరపున 5000/-ఆర్థిక సహకారం శనివారం అందించారు. ఈకార్యక్రమంలో రజకసంఘం నాయకులు వీరయ్య, నాగరాజు, వెంకటేష్, లింగరాజు ,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-కొడకండ్ల

సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై కొడకండ్ల మండలం మొండ్రాయి పెట్రోల్ బంక్ సమీపంలో నాతి ప్రశాంత్ 23 బొడ్డు నవీన్ 22 ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ స్థానిక ఎస్సై కొమురెల్లి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం వనిగిరి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై నుండి జనగాం వెళ్తుండగా లారీని ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఎంహెచ్ 20 సీటి 65 73 నెంబర్ గల డీసీఎం ను టీఎస్ 29 డి 21 18 నెంబర్ గల బైక్ పై ప్రయాణిస్తున్న యువకులు డీసీఎం ను ఎదురెదురుగా ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న యువకులు అక్కడికక్కడే మతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్ట్ మాస్టర్ నిమిత్తం మతదేహాలను ఏరియా హాస్పిటల్ తరలించారు.

గొర్రెల మేకల పెంపకందారుల అధ్యక్షునిగా రాజు

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండల గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(%+వీరా%) మూడోవ మండల మహాసభ జరిగింది దానిలో మచ్చుపడ్ గ్రామానికి చెందిన వేల్పుల రాజును రెండోసారి నర్మెట మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం రాజు మాట్లాడుతూ నర్మెట మండలంలోని గొల్లకురుమల సమస్యలు పరిష్కారం కోసం ఎల్లప్పుడు(కషి చేస్తానని) పోరాటం చేయుటకు సిద్ధంగా ఉంటానాని అన్నాడు నన్ను మండల అధ్యక్షులుగా రెండు పరియయాలు ఎన్నుకున్న సోసైటీ అధ్యక్షులకుప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

లక్ష్య సాధన కోసం విద్యార్థులు శ్రమించాలి

మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు రవీందర్

నవతెలంగాణ-పాలకుర్తి

లక్ష్య సాధన కోసం విద్యార్థులు శ్రమించి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభను కనబరచాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సూచించారు. శనివారం మండలంలోని పాలకుర్తి చెన్నూరు వావిలాల ఉన్నత పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి ఫైనల్ టచ్ మోడల్ పేపర్ 75 సెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంతో ఫైనల్ టచ్ మోడల్ పేపర్ల చెట్లను అందజేస్తున్నామని తెలిపారు. ఫైనల్ టచ్ మోడల్ పేపర్లతో విద్యార్థిని విద్యార్థుల్లో పదవ తరగతి వార్షిక పరీక్షలకు అవగాహన కలిగించే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సాయంత్రం సొంత ఖర్చులతో ప్రత్యేక తరగతుల్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నరసయ్య, పాయం శోభారాణి, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, ఇమ్మడి రమేష్, అన్నావజ్జుల నరసింహమూర్తి పాల్గొన్నారు.

మహిళా, శిశు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నర్మద

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్


మహిళా శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నర్మద తెలిపారు.శనివారం మండలంలోని ఫతేపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నర్మద సందర్శించారు. సిడిపిఓ హైమావతితో కలిసి కేంద్రంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, తెలంగాణలోని తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం భావించిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు ప్రభుత్వం పౌష్టికా హారాన్ని ప్రతి రోజూ అందిస్తున్నదని తెలిపారు.నెలకు 30 రోజుల పాటు రోజుకు ఒక గుడ్డు అందిస్తున్నామని, గుడ్లతో పాటు ప్రతిరోజు పిల్లలకు అన్నం, పప్పు, కూరగాయలు, స్నాక్స్ అందిస్తున్నామన్నారు.గుడ్లతో పాటు గోధుమలు, పాలపొడి, శనగపప్పు, చక్కెర, నూనెల7తో కూడిన రెండున్నర కిలోల ప్యాకెట్‌ను ప్రతి నెలా మొదటి తేదీన అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జలగం సునీత, శైలజ, లబ్ధిదారులు పాల్గొన్నారు.


బొడ్రాయి పున:ప్రతిష్టాపన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రంమండలంలోని కలవల గ్రామంలో ఈనెల 14,15,16,17 తేదీలలో నిర్వహించనున్న బొడ్రాయి పున:ప్రతిష్టాపన కార్యక్రమ కరపత్రాలను శనివారం సర్పంచ్ గంటసంజీవరెడ్డి గ్రామస్తుల సమక్షంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ కన్వీనర్ పెరుమాండ్ల ఎల్ల గౌడ్, ఎంపీటీసీ గంటఅశోక్ రెడ్డి, ఒతనూరి వెంకన్న, లింగాల పిచ్చయ్య, మోడం రవీందర్ గౌడ్, గంటా రామ్మోహన్ రెడ్డి, సింగంశెట్టి ఏకాంతం, గండి శ్రీనివాస్, సామల వెంకన్న, పులిగిల్ల గుట్టయ్య, కొమ్మాల జహిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితేనే విజయం వరిస్తుంది

నవతెలంగాణ-గార్ల

విద్యార్థులు పరీక్షలలో విజయం సాధించడానికి ఏకాగ్రత చాలా ముఖ్యమని ఇష్టంతో కష్టపడి చదివితేనే విజయం వరిస్తుందని ప్రముఖ కవి, రచయిత, మానసిక కౌన్సిలర్ దర్శాసైను శ్రీనివాస ఆచార్య విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్.గోవిందరావు అధ్యక్షతన శనివారం విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వినడం,చూడటం, చదవడం ఏకాగ్రతతో చేయాలని, ఇష్టంతో పుస్తకాలు చదవాలని సూచించారు. పరీక్షలు అయ్యేంత వరకు టివిలు,సెల్ ఫోన్లులకు దూరంగా ఉండాలన్నారు. ఈ సదస్సులో అధ్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, జోగ్య, వి.రవీందర్, సోమన్న, నాగేశ్వరరావు, రాంబాబు, ప్రసాద్ రావు, సుజాత నాగేశ్వరరావు, నాన్‌బి టీచింగ్ స్టాఫ్ విమల ,అంబేద్కర్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ క్రీడకు ప్రోత్సాహం కల్పిస్తాం

నవతెలంగాణ-తొర్రూరు

షుటింగ్ బాల్ క్రీడ అభివద్ధికి ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. షుటింగ్ బాల్ ఆసియా క్రీడల్లో సత్తా చాటిన ఇండియన్ టీం సభ్యులను షుటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు.ఇండియా మెన్స్ టీమ్ కెప్టెన్ గా వ్యవహరించిన తొర్రూరువాసి బొల్లు పవన్‌ను,జట్టు సభ్యులు మధు, మనోజ్, విష్ణు, ఉమెన్ టీమ్ కెప్టెన్ కె. శిరీష, జట్టు సభ్యురాలు దొనికెన జాహ్నవిలకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఆసియా క్రీడల్లో పాల్గొన్న భారత జట్టు ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, యూఏఈ దేశాలతో తలపడి తతీయ స్థానంలో నిలిచింది.షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యలతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రసంగించారు.షూటింగ్ బాల్ ఆసియా క్రీడల్లో భారత జట్టు సత్తా చాటడం అభినందనీయమని తెలిపారు. మెన్, వుమెన్ జట్లలో తెలంగాణకు సంబంధించిన క్రీడాకారులు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో షుటింగ్ బాల్ క్రీడకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ క్రీడ అభివృద్ధికి చొరవ చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో మినీ స్టేడియాలను నిర్మిస్తున్నారని, క్రీడాకారులకు ఉద్యోగ, విద్యా అవకాశాల నిమిత్తం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులను తీర్చిదిద్దే కోచ్‌లకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు.క్రీడాకారుల ఎంపికలో పైరవీలకు చోటు లేదని, ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడుపల్లి అయిలయ్య, పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ రావు, క్రీడా ప్రోత్సాహకులు రాయిశెట్టి వెంకన్న, మందుల యాకయ్య, రాయిశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు : మందులకృష్ణమూర్తి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడని, అంబేద్కర్‌ను తక్కువ చేయాలనే కుట్రలు చేస్తే సహించేది లేదని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి హెచ్చరించారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం ఆ సంఘం మండల కన్వీనర్ పోలేపాక నాగరాజు అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మందుల క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలన్నిటిలో గొప్పది భారత రాజ్యాంగమని, అంతటి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని అన్నారు. మండలంలోని కొందరు వ్యక్తులు కావాలని కుట్రపూరితంగా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను కనుమరుగు చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అలాంటి కుట్రదారుల పప్పులు మండలంలో ఉడకవని హెచ్చరించారు. అంబేద్కర్ గురించి పూర్తిగా తెలియకుండా పిచ్చి మాటలు ఎవరు మాట్లాడిన అంబేద్కర్ యువజన సంఘం చూస్తూ ఊరుకోదని అన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని మరియు అంబేద్కర్ వాదాన్ని గ్రామాల్లోకి తీసుకువెళ్ళేందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రజలను కలుపుకొని ప్రతి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీలు వేయనునట్లు తెలిపారు. గ్రామాల కమిటీల అనంతరం వాటి ద్వారా మండల అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేయనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు చింతకుంట్ల వెంకన్న, వెల్పుగొండ ఆనంద్, తుంపిళ్ల వెంకన్న, కంటిపూడి అరుణ్ కుమార్, మిట్టగడుపుల జలేందర్, బాలు నాయక్, జల్లే యాకాంబ్రం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు మిట్టగడుపుల ఆనందం, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సోమారపు మదార్, వెల్పుగొండ ఏలీయా, వల్లందాసు రవి, మంద సాయి బాబా, జల్లంపల్లి శ్రీనివాస్, మిట్టగడుపుల మహేందర్, కొండేటి కళ్యాణ్, పందుల సారయ్య, ఇస్సంపల్లి మల్లయ్య, బిర్రు వెంకన్న, బాలు నాయక్, గద్దల యాకయ్య, కట్కూరి ప్రేమ్, బిర్రు యుగేందర్ పాల్గొన్నారు.

సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-కేసముద్రరూరల్

ముస్లింలకు కుల, మతం బేదం లేకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని ముస్లిం మండల అధ్యక్షులు రజాక్ ఖాన్ ముస్లింలకు సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్‌ను అభినందించారు. కేసముద్రం మండల కేంద్రంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం కుటుంబాలకు సరిపడా అందించే విధంగా క్యాలెండర్‌లను ముద్రించడం జరిగింది.అట్టి క్యాలెండర్‌లను ముస్లిం మత పెద్దల సమక్షంలో బీఆర్ఎస్ మండల నాయకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం రోజు కేసముద్రం స్టేషన్ మస్జీద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ అల్లా దేవుడు నాకు ఇంత మంది ముస్లిం పెద్దల మధ్య కలిసే అవకాశం కల్పించడం,ముస్లిం ఇంటింటికి ఈ క్యాలెండర్‌ను పంపించడం ఆనందం గా ఉందని,మున్ముందు ముస్లిం కుటుంబాలకు అవసరాన్ని బట్టి నాకు ఉన్నదాంట్లో కొంత ఆర్థిక సహాయం చేస్తానని తెలియజేసారు.అల్లా దేవుడు అందరిని చల్లగా చూడాలని కోరారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ చేసే సేవలు అభినందించేవని యువతకు ఆదర్శంగా ఉన్నాయని మండల అధ్యక్షులు రాజాక్ ఖాన్,మత పెద్దలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలోఎం.డి రజాక్ ఖాన్,ఎస్.కె.మహ్మద్ అలీ,ఎస్.కె జానీ,ఎం.డి నజీర్ ,ఎస్ కె తాజుద్దీన్ ,ఎండి మునిషా,ఎస్.కె నజీర్ మండల కో ఆప్షన్, ఎండి పాషా ,ఎస్కే జానీ, ఎండి జావీద్, ఎండి నవాబ్, ఎండి షబ్బీర్,హాశం, ఆయుబ్ ఖాన్,ఇమామ్, జలీల్, గౌస్ పాషా,మహబూబ్,రషీద్ ఖాన్,వీరితో పాటు బా.రా.స మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరి నాయక్,సామల నర్సయ్య,పెద్దగోని వెంకటేశ్వర్లు,వాంకుడొత్ రాజాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను ఖాళీ చేయడాన్ని విరమించుకోవాలి

నవ తెలంగాణ-బయ్యారం

మండల ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కంబాలపల్లి, టేకులగూడెం, కొత్త గుంపు, లక్ష్మీపురం గ్రామాలలో అటవీ సంరక్షణ 2022 జిఓ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడవులు ఆ ప్రాంతాల్లోని భూగర్భ వనరులు కార్పొరేట్లకు దారాదత్తం చేయటానికి ఆదివాసులు, ఇతర అటవీ నివాసులను గెంటి వేయడానికి కేంద్రంలోని మోడీ సర్కార్, అటవీ సంరక్షణ నియమాలు 2022 పేరిట 2022 జూన్ 28న అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించిందని తెలిపారు. వీటిని జనవరి 31 నుండి జరగబోయే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తన మందబలంతో ఆమోదించబోతున్నదని, నూతన సవరణ నియమాలు అటవీ హక్కుల చట్టం 2006 దాని నియమాలు ఆదివాసుల హక్కులకు సంబంధించిన పీసా, తదితర చట్టాలను ఉల్లంఘిస్తాయని అన్నారు. వీటి అమలును ఆపమని కోరుతూ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి వివరంగా ఒక లేఖ రాసిందని, కమిషన్ లేవనెత్తిన ఉల్లంఘనలకు జవాబు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా దాటవేసి కార్పొరేట్ సంస్థల అనుకూల సవరణలు సమర్థిస్తుందని అన్నారు. ఈ చట్టం ప్రకారం ఆదివాసులు దరఖాస్తులు పెట్టుకుంటే వాటిని పరిశీలించకుండా పట్టాలు ఇవ్వకపోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మోడీ ప్రభుత్వం చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసులు, తదితర అటవీ నివాసులు గత నాలుగు, మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ తమ జీవనం కొనసాగిస్తున్న వారిని భూముల నుండి గ్రామాల నుండి గెంటి వేయడం అన్యాయమని అన్నారు. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం ఆదివాసీల హక్కులు కాలరాసే నూతన అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ మండల, జిల్లా కేంద్రాలలో జరుగు ధర్నాలను, నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని ఆదివాసులను అటవీ నివాసులను కోరారు. రాష్ట్రంలో పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ సంరక్షణ నియమాలు 22 ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ సంరక్షణ నియమాలు 2022 ను ఉపసంహరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో పొడుగు వెంకన్న, చింత కష్ణ, వట్టం బిక్షం, కల్తీ విష్ణు రావు, చింత సమ్మయ్య, చింత రవి, పోనక రామచంద్రు, చింత లక్ష్మి, వాసం వీరమ్మ, ఇరుప కౌసల్య, కిషన్, పొడుగు వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్

లింగ్యాతండాలో పర్యటించిన శాస్త్రవేత్తల బృందం - మిరప పంటకి ఎండు తెగులు సోకినట్లు నిర్ధారణ - పంట నష్టం నివేదికను తయారు చేస్తామని వెల్లడి

నవతెలంగాణ-కురవి

బలపాల శివారు లింగ్యాతండాలో సాగు చేస్తున్న మిరప పంట గత కొన్ని రోజులుగా వాడు ముఖం వేసి దశలవారీగా మొక్కలు చనిపోతున్నాయి. ఆ పంటపై లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన రైతులు దిక్కు తోచక ఆగమ్యగోచర పరిస్థితుల్లో ఉండగా కురవి తెలంగాణ గిరిజన సంఘం నాయకుడు మాలోత్‌కిషన్ ఆధ్వర్యంలో లింగ్యాతండాకు చెందిన కొంత మంది మిర్చి రైతులు గత సోమవారం 30వ తారీఖున కలెక్టర్ కార్యాలయంలో జరుగిన ప్రజావాణికి అభ్యర్థన పెట్టుకున్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ కార్యాలయం మిర్చి పంట నష్టానికి గల కారణాలను తెలుసుకోవాల్సిందిగా మల్యాల ఉద్యానవన కేంద్రానికి ఆదేశాలు జారీ చేసారు. కలెక్టర్ కార్యాలయ ఆదేశాల మేరకు ఉద్యానవన శాస్త్రవేత్త భాస్కర్, డోర్నకల్-కురవి ఉద్యాన అధికారి అనితాశ్రీ లింగ్యాతండాలో మిర్చి తోటలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త భాస్కర్ మాట్లాడుతూ ఇక్కడ సాగుచేస్తున్న మిర్చి పంటలకు ఎండు తెగులు సోకినట్లు నిర్ధారిస్తూ పంట నష్ట వివరాలను నమోదు చేస్తామన్నారు. ఇటువంటి తెగులు మిగతా మిర్చిపంటలకి సోకకుండా ఉండేందుకు రైతులకు అవగాహన కల్పించారు.



ఎండిన మిర్చి పంటకి నష్టపరిహారం చెల్లించాలని గిరిజన సంఘం డిమాండ్.

ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్ మాట్లాడుతూ ఎండు తగులు, నల్ల నల్లి వలన కురవి మండలంలో వందల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ఆరుగాలం కష్టించిన రైతుకి ఆఖరుకు కన్నీరే మిగిలిందని, రైతు కష్టాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణ ప్రభుత్వం మండలంలో పంట నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారంగా ఒక లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, మాలోతు లింగ, భూక్యా అచ్చమ్మ, రాంజీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు

- మందుల కృష్ణమూర్తి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడని, అంబేద్కర్ ను తక్కువ చేయాలనే కుట్రలు చేస్తే సహించేది లేదని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి హెచ్చరించారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం ఆ సంఘం మండల కన్వీనర్ పోలేపాక నాగరాజు అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మందుల క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలన్నిటిలో గొప్పది భారత రాజ్యాంగమని, అంతటి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని అన్నారు. మండలంలోని కొందరు వ్యక్తులు కావాలని కుట్రపూరితంగా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను కనుమరుగు చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అలాంటి కుట్రదారుల పప్పులు మండలంలో ఉడకవని హెచ్చరించారు. అంబేద్కర్ గురించి పూర్తిగా తెలియకుండా పిచ్చి మాటలు ఎవరు మాట్లాడిన అంబేద్కర్ యువజన సంఘం చూస్తూ ఊరుకోదని అన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని మరియు అంబేద్కర్ వాదాన్ని గ్రామాల్లోకి తీసుకువెళ్ళేందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రజలను కలుపుకొని ప్రతి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీలు వేయనునట్లు తెలిపారు. గ్రామాల కమిటీల అనంతరం వాటి ద్వారా మండల అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేయనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు చింతకుంట్ల వెంకన్న, వెల్పుగొండ ఆనంద్, తుంపిళ్ల వెంకన్న, కంటిపూడి అరుణ్ కుమార్, మిట్టగడుపుల జలేందర్, బాలు నాయక్, జల్లే యాకాంబ్రం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు మిట్టగడుపుల ఆనందం, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సోమారపు మదార్, వెల్పుగొండ ఏలీయా, వల్లందాసు రవి, మంద సాయి బాబా, జల్లంపల్లి శ్రీనివాస్, మిట్టగడుపుల మహేందర్, కొండేటి కళ్యాణ్, పందుల సారయ్య, ఇస్సంపల్లి మల్లయ్య, బిర్రు వెంకన్న, బాలు నాయక్, గద్దల యాకయ్య, కట్కూరి ప్రేమ్, బిర్రు యుగేందర్ పాల్గొన్నారు.

గ్రామాలను ఖాళీ చేయించడాన్ని విరమించుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

మండల ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కంబాలపల్లి, టేకులగూడెం, కొత్త గుంపు, లక్ష్మీపురం గ్రామాలలో అటవీ సంరక్షణ 2022 జిఓ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడవులు ఆ ప్రాంతాల్లోని భూగర్భ వనరులు కార్పొరేట్లకు దారాదత్తం చేయటానికి ఆదివాసులు, ఇతర అటవీ నివాసులను గెంటి వేయడానికి కేంద్రంలోని మోడీ సర్కార్, అటవీ సంరక్షణ నియమాలు 2022 పేరిట 2022 జూన్ 28న అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించిందని తెలిపారు. వీటిని జనవరి 31 నుండి జరగబోయే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తన మందబలంతో ఆమోదించబోతున్నదని, నూతన సవరణ నియమాలు అటవీ హక్కుల చట్టం 2006 దాని నియమాలు ఆదివాసుల హక్కులకు సంబంధించిన పీసా, తదితర చట్టాలను ఉల్లంఘిస్తాయని అన్నారు. వీటి అమలును ఆపమని కోరుతూ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి వివరంగా ఒక లేఖ రాసిందని, కమిషన్ లేవనెత్తిన ఉల్లంఘనలకు జవాబు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా దాటవేసి కార్పొరేట్ సంస్థల అనుకూల సవరణలు సమర్థిస్తుందని అన్నారు. ఈ చట్టం ప్రకారం ఆదివాసులు దరఖాస్తులు పెట్టుకుంటే వాటిని పరిశీలించకుండా పట్టాలు ఇవ్వకపోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మోడీ ప్రభుత్వం చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసులు, తదితర అటవీ నివాసులు గత నాలుగు, మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ తమ జీవనం కొనసాగిస్తున్న వారిని భూముల నుండి గ్రామాల నుండి గెంటి వేయడం అన్యాయమని అన్నారు. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం ఆదివాసీల హక్కులు కాలరాసే నూతన అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ మండల, జిల్లా కేంద్రాలలో జరుగు ధర్నాలను, నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని ఆదివాసులను అటవీ నివాసులను కోరారు. రాష్ట్రంలో పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ సంరక్షణ నియమాలు 22 ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ సంరక్షణ నియమాలు 2022 ను ఉపసంహరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో పొడుగు వెంకన్న, చింత కష్ణ, వట్టం బిక్షం, కల్తీ విష్ణు రావు, చింత సమ్మయ్య, చింత రవి, పోనక రామచంద్రు, చింత లక్ష్మి, వాసం వీరమ్మ, ఇరుప కౌసల్య, కిషన్, పొడుగు వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం బడ్జెట్‌లో పోస్టల్ శాఖకు భారీ నజరానా

పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ -2023 లో తపాలా శాఖ కు పెద్ద పీట వేయడమే కాకుండా అనేక ప్రోత్సాహకాలను ప్రకటించింది అని నర్సంపేట్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎస్. రమేశ్ అన్నారు. శనివారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఖాతాదారులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఇప్పటికే అనేక పథకాల వడ్డీ రేట్లను భారీగా పెంచిన కేంద్ర ప్రభుత్వము తాజాగా పూలు స్కీములలో డిపాజిట్ పరిమితులను భారీగా పెంచింది. సేనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్ గరిష్ట పరిమితి రూ15 లక్షల నుండి 30 లక్షలకు పెంపుదల చేస్తూ వడ్డీ శాతం 8 శాతం గా వుంచారని, నెలవారి ఇన్ కామ్ స్కీమ్ (ఎంఐఎస్) లో సింగల్ ఖాతా కు అత్యదిక పరిమితి 4 లక్షల 50 వేల నుండి 9 లక్షల వరకు, జాయింట్ ఖాతా కు 9 లక్షలు నుండి 15 లక్షల వరకు పెంచడం తో పాటు వడ్డీ రేటును 6.7 శాతం గా నిర్ణయించిందని పేర్కొన్నారు. ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్యా సమద్ధి పథకం వుండగా, మహిళలు, ఆడపిల్లల కోసం మరో కొత్త పథకం "మహిళా బచత్ సమ్మాన్ యోజన పథకం" ప్రవేశపెట్టిందని తెలియజేసినారు. ఈ కొత్త పథకం లో అత్యధికంగా 2 లక్షల వరకు జమ చేసుకోవచ్చని, దీని కాల పరిమితి 2 సంవత్సరాలు మరియు వడ్డీ రేటు 7.5 శాతంగా నిర్ణయించిందని, మధ్యలో అవసరమున్నపుడు కొంత వరకు నగదును తీసుకోనే సదుపాయము కూడా వుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని నగర, గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకొని వారి ఆర్థిక లావాదేవీలను పరిపుష్టంగా అభివద్ది చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ధరావత్ రాము బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పింగిలి మల్లయ్య, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి ,చందా గోపి, మంగిశెట్టి మల్లయ్య, శేషారెడ్డి, రవి, సతీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని ఆక్రమించేందుకే తప్పుడు ఆరోపణలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దుర్మార్గంగా స్థలాన్ని ఆక్రమించేందుకే, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇదే గ్రామానికి చెందిన, మాజీ సైనికులు క్రిష్టారెడ్డి, సతీమణి మర్కాల సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో శనివారం మాట్లాడుతూ తన భర్త క్రిష్టారెడ్డి నాల్గు వార్, ఆపరేషన్ మెడల్స్ పొంది, ఆర్మీ లో సేవలు అందించి పదవీ విరమణ అనంతరం ఇదే గ్రామానికి చెందిన గోనెల వెంకన్న అనే వ్యక్తి తన సన్నిహితుడితో కలిసి, గ్రామ పరిధిలోని 900 సర్వే నంబర్ లో రిజర్వాయర్ భూ సేకరణలో కోల్పోయిన దానికి నష్ట పరిహారం పొందినప్పటికీ, ఎకరా 14గుంటల భూమికి తాము ఆక్రమించినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, అంతే కాకుండా స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించి ఇబ్బందులకు గురి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలోనే ఈ భూమి విషయమై న్యాయస్థానంలో కేసు కూడా కొనసాగుతున్నదని పేర్కొన్నారు.

ప్రజా పంపిణీ బియ్యం 8 నుండి ప్రారంభం

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి

జనగామ జిల్లా పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు సరఫరా అయ్యే బియ్యాన్ని ఈనెల 8 నుండి రేషన్ కార్డు లబ్దిదారులకు పంపిణీ చేస్తారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి శనివారం కలెక్టరేట్లో తెలిపారు. అర్హత గల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-కొడకండ్ల

సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై కొడకండ్ల మండలం మొండ్రాయి పెట్రోల్ బంక్ సమీపంలో నాతి ప్రశాంత్ 23 బొడ్డు నవీన్ 22 ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మతి చెందారు. పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ స్థానిక ఎస్సై కొమురెల్లి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం పనిగిరి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై నుండి జనగాం వెళ్తుండగా లారీని ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ఎంహెచ్ 20 సీటి 65 73 నెంబర్ గల డీసీఎం ను టీఎస్ 29 డి 21 18 నెంబర్ గల బైక్ పై ప్రయాణిస్తున్న యువకులు డీసీఎం ను ఎదురెదురు గా ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న యువకులు అక్కడికక్కడే మతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్ట్ మాస్టర్ నిమిత్తం మతదేహాలను ఏరియా హాస్పిటల్ తరలించారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బైరి రవికృష్ణ

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా హన్మకొండ వడ్డేపల్లికి చెందిన బైరీ రవికష్ణ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ను నియమించారు. శనివారం హైదరాబాద్ బీసీ భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఈ నియమిక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బైరి రవి కష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వివిధ పదవిలో పనిచేస్తూ, బీసీ వర్గాలను చైతన్యం చేస్తూ, బీసీల శ్రేయస్సు కొరకు నేను చేస్తున్న కషిని గుర్తించి నన్ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీ జాజుల శ్రీనివాస్ కి మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులకు, వివిధ జిల్లాల నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి బీసీ కులాల్లో చైతన్యం తీసుకొచ్చి, వారిలో ఐక్యత తీసుకురావడానికి కషి చేస్తానని అన్నారు.

డిసిపిను కలసిన టీఎన్‌జీవోస్ ప్రతినిధులు



నవతెలంగాణ-సుబేదారి

ఈస్ట్ జోన్ డీసీపీ పుల్ల కరుణాకర్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్‌జీవోస్ ప్రతినిధులు. హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో యూనియన్ బాధ్యులు ఈస్ట్ జోన్ డీసీపీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పుల్ల కరుణాకర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికేల రాజేష్,కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు శానిగరపు శ్యామ్ సుందర్,జిల్లా నాయకులు ఇందిరా ప్రియదర్శిని, రాజ్యలక్ష్మి,లక్ష్మి ప్రసాద్,యమునా,శిరీష తదితరులు అభినందనలు తెలిపారు.

ఎల్ కెనాల్‌కి గండి పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో ఎస్సారెస్పీ ఉపా కలువ 7ఎల్ కెనాల్ కలువకీ గుర్తు తెలియని వ్యక్తులు గండి పెట్టడంతో పంట పొలాల మీది నుండి వెళ్లడంతో పంట నష్టం జరుగుతుందనీ రైతులు ఆవేదన చెందుతున్నారు. కాల్వకు గండిపడి వధాగా నీరు పోతుండడంతో అధికారులు ఏం చేస్తున్నారో అని రైతులు ఆవేదన చెందుతున్నారు, అధికారులు వెంటనే స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు. ఎస్సారెస్పీ అసిస్టెంట్ ఇంజనీర్ టి.మౌనిక ను నవతెలంగాణ వివరణ కోరగా గుర్తుతెలియని వ్యక్తులు ఎస్సారెస్పీ ఉపకాల్వ 7 ఎల్ కి గండి పడిన విషయం తెలియగానే మండలంలో ఎంక్వయిరీ చేసి జెసిపిలు ఓనర్లను ఎంక్వయిరీ చేయగా మాకు తెలియదని చెప్పడంతో పోలీస్ స్టేషన్లో దర్యాప్తు కొరకు దరఖాస్తు ఇచ్చినట్లు ఏ ఈ తెలిపారు.

పోరాటాల ఫలితమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు

నవతెలంగాణ-తొర్రూరు

షుటింగ్ బాల్ క్రీడ అభివద్ధికి ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. షుటింగ్ బాల్ ఆసియా క్రీడల్లో సత్తా చాటిన ఇండియన్ టీం సభ్యులను షుటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు.ఇండియా మెన్స్ టీమ్ కెప్టెన్ గా వ్యవహరించిన తొర్రూరువాసి బొల్లు పవన్ ను, జట్టు సభ్యులు మధు, మనోజ్, విష్ణు, ఉమెన్ టీమ్ కెప్టెన్ కె. శిరీష, జట్టు సభ్యురాలు దొనికెన జాహ్నవిలకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఆసియా క్రీడల్లో పాల్గొన్న భారత జట్టు ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, యూఏఈ దేశాలతో తలపడి తతీయ స్థానంలో నిలిచింది.షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రామ సహాయం కష్ణ కిషోర్ రెడ్డి, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య లతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రసంగించారు. షుటింగ్ బాల్ ఆసియా క్రీడల్లో భారత జట్టు సత్తా చాటడం అభినందనీయమని తెలిపారు. మెన్, వుమెన్ జట్లలో తెలంగాణకు సంబంధించిన క్రీడాకారులు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో షుటింగ్ బాల్ క్రీడకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ క్రీడ అభివద్ధికి చొరవ చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో మినీ స్టేడియాలను నిర్మిస్తున్నారని, క్రీడాకారులకు ఉద్యోగ, విద్యా అవకాశాల నిమిత్తం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులను తీర్చిదిద్దే కోచ్ లకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు.క్రీడాకారుల ఎంపికలో పైరవీలకు చోటు లేదని, ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో షుటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెడుపల్లి అయిలయ్య, , పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ రావు, క్రీడా ప్రోత్సాహకులు రాయిశెట్టి వెంకన్న, మందుల యాకయ్య, రాయిశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 21 వరకు మీసేవలో దరఖాస్తులు నమోదు



నవతెలంగాణ -నర్సంపేట

శాస్త్రీయ పద్ధతిలో బిందు సేద్యం తో పాటు బోర్లు,బావుల నుండి నీటిని ఎత్తిపోసే కరెంట్ మోటార్స్ పంపిణీకి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అధ్యక్షతన ఉద్యాన వన శాఖ అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ రైతులకు ప్రధాన మంత్రి కషి సించెయ్ యోజన పథకం (పీ ఎంకేఎస్ వై) పథకంలో బిందు సేద్యం పథకానికి అనుబంధంగా రైతులకు బిందు సేద్యం తో పాటు బోరు, బావుల నుండి నీటిని ఎత్తిపోసే వంపుసెట్లు 50 శాతం సబ్సిడీపై అందజేస్తామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు, ఈ పథకం గతంలో 2018-19 2019 -20 సంవత్సరంలో నర్సంపేట నియోజకవర్గంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై ఈ పథకంలో 5010 యూనిట్ లు కేటాయించగా 2,570 మోటర్లు పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన యూనిట్స్ మంజూరు చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రైతుల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. నర్సంపేట నియోజకవర్గ రైతాంగం నుండి రేపటి నుంచి ఈ నెల 21 వరకు మీసేవ ద్వారా(టీఎస్ ఎంఐపి) వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు నమోదుచేసుకోవడానికి నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. కావున ఆసక్తి... అర్హత కలిగిన రైతులు తమ దగ్గరలోని మీసేవ సెంటర్లకి ఆధార్ మరియు భూమి సంబంధిత పత్రాలతో వెళ్లి నమోదు చేసుకోగలరని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ పథకం పై విస్తతంగా రైతులకు అవగాహన కల్పిస్తూ విస్తతంగా ప్రచారం చేయాలని అన్నారు. మీ సేవలో నమోదు చేసుకున్న ధరఖాస్తులను సమీప మండల ఉద్యాన అధికారులు,లేక వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి జిల్లా ఉద్యాన శాఖ అధికారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులను గ్రామపంచాయితీ ఆమోద నిమిత్తం జిల్లా పరిషత్ ద్వారా సంబంధిత గ్రామాలకు పంపి గ్రామసభ ఆమోదం పొంది జిల్లా కమిటీ ద్వారా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

నర్సంపేట నియోజక వర్గం రైతాంగం ఈ అవకాశాన్ని సద్వినియగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ఆర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి ఉష, జిల్లా పరిషత్ సీఈవో సాహితీ మిశ్రా, డిఆర్డిఓ సంపత్ రావు, ఈడీఎస్సీ కార్పొరేషన్ సురేష్, కషి విజ్ఞాన కేంద్ర మామునూరు శాస్త్రవేత్త రాజన్న, మరియు రైతు ప్రతినిధులు, మోటార్ల సరఫరాదారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి బాధితుల పట్ల వివక్షత వీడాలి..

నవతెలంగాణ-కాజీపేట

క్యాన్సర్ వ్యాధి బాధితుల పట్ల ప్రతి ఒక్కరు వివేక్షితమైన వీడి మనలో ఒకరిగా భావించాలని సెంట్రల్ జోన్ డిసిపి ఎండి అబ్దుల్ బారి అన్నారు. లోడి సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో కారితాస్ ఇండియ స్నేహ హస్తం ప్రాజెక్ట్ సహకారంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధి పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంస్థ ఆవరణలో క్యాన్సర్ వ్యాధి పై అవగాహన సధస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సెంట్రల్ జోన్ డిసిపి ఎండి అబ్దుల్ బారి పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి బాధితుల పట్ల వివక్ష ఉండకూడదని, వారికీ సేవ చేయడం దేవునికి సేవ చేసినట్లు అవుతుందన్నారు. మనం బాగుండగానే సరిపోదాని పక్క వారు బాగుండాలని సహాయం చేసిన వారే నిజమైన మనిషి అవుతారాన్నరు. అనంతరం కాజీపేట ఏసీపి శ్రీనివాస్ మాట్లాడుతూ లోడి సంస్థ క్యాన్సర్, హెచ్ఐవి బాధితులకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. వ్యాధి సోకిన వారు మనోవేదనకు గురి కావద్దని, లొడి సంస్థ ద్వారా చైతన్య పొంది జీవితంలో ముందుకు పోవాలన్నారు. లోడి సంస్థ డైరెక్టర్ ఫాదర్ డి విజయ పౌల్ మాట్లాతు లోడి సంస్థ ద్వారా మనుముందు క్యాన్సర్ బాధితులకు సేవలు విస్తరణ చేస్తామని, క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ మంచి జీవన విధానం కలిగి, ఆహారాపు అలవాట్లు ఆచరించి క్యాన్సర్ పట్ల అప్రమత్తం కావాలన్నారు. అనంతరం పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున క్యాన్సర్ బాధితులకు పండ్లు పంపిణీ చేసారు. లోడి సంస్థ ద్వారా 35 మంది క్యాన్సర్ బాధితులకు, 150 మంది హెచ్ఐవి బాధితులకు పౌష్టికహారం సరఫరా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్ రెడ్డి, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సైమన్,కోఆర్డినేటర్ సురేష్,వీరబాబు, జయ కిరణ్, బాజీ, శౌరెడ్డి, సతీష్ రెడ్డి, అర్ల రెడ్డి,సామ్యూల్, సిస్టర్ ధనియా, నిర్మల, ఎల్సమ్మ జ్యోస్నా పాల్గొన్నారు.

